


● మండలికి వెళ్లొద్దన్న ఆదేశాలను పాటించని ఏసురత్నం ● సోషల్ సైకోల వ్యవహారంలో చంద్రగిరిపై అధిష్ఠానం గుర్రు ● తప్పు ఎవరు చేసినా తప్పే అన్న మాజీ పోలీసు అధికారి ● జగన్ వైఖరితో విసుగు.. జనసేన వైపు చూపు



ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

మరో ఎమ్మెల్సీ

జగన్ వైఖరి ఆ పార్టీ నేతలకే నచ్చటం లేదా ? వైసీపీ ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం ఆ పార్టీకి దూరం అవుతున్నారా..? ఆయన రేపో మాపో పార్టీ మారనున్నారా..? ఈ ప్రశ్నలకు సమాధానం అవుననే అనిపిస్తుంది. గత కొద్దిరోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు ఎమ్మెల్సీ ఏసురత్నంకి ఆ పార్టీ నాయకత్వానికి మధ్య దూరం పెరిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన త్వరలో పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరో వైపు జనసేన నాయకులు కూడా ఆయనతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. ఆయన త్వరలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది.

వైసీపీకి గుడ్ బై..?

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజుల క్రితం ముగిసిన శాసన మండలి సమావేశాలు ఎమ్మెల్సీ ఏసురత్నంకి వైసీపీ అధిష్ఠానానికి మధ్య చిచ్చు రేపినట్లు సమాచారం. జగన్ అసెంబ్లీకి వెళ్ళటం లేదు కాబట్టి ఎమ్మెల్సీలు కూడా శాసనమండలికి వెళ్లాల్సిన పనిలేదని వైసీపీ అధిష్ఠానం ఆ పార్టీ సభ్యులకు హుకుం జారీచేసినట్లు సమాచారం. ఒకవేళ సమావేశాలకు వెళ్లినా అధికార కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చిపోవాలని సూచించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఏసురత్నం ఈ రెండు మాటలను పెడచెవిన పెట్టినట్లు చెబుతున్నారు. సమావేశం జరుగుతుంటే ఇంట్లో ఎలా కూర్చోవాలి అంటూ మండలికి వెళ్ళారు. దానిపై ముఖ్య నేతలు తీవ్రంగా హెచ్చరించినట్లు ప్రచారం జరుగుతోంది.

పోడియం దగ్గరకు ఎందుకు వెళ్ళలేదు...

ఈ సమావేశాల్లో సోషల్ మీడియా సైకోల అరెస్టులపై శాసనమండలిలో కొద్దిపాటి గొడవ జరిగింది. అన్యాయంగా తమ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ ఎమ్మెల్సీలు పోడియంను చుట్టుముట్టారు. ఆ సమయంలో ఏసురత్నం మండలిలోనే ఉన్నా పోడియం దగ్గరకు వెళ్ళలేదు. దానిపై వైసీపీ అధిష్ఠానం ఆయనపై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఒకరిద్దరు ముఖ్య నేతలు ఈ విషయం ఏసురత్నం వద్ద ప్రస్తావించగా ఆంధ్రప్రదేశ్ పోలీసులు అన్యాయంగా ఎవరినీ అరెస్టు చేసే అవకాశం లేదని చెప్పినట్లు సమాచారం. ఒక మాజీ

(మిగతా 8వ పేజీ)





జొన్నలు, రాగులు కట్!

- రేషన్‌లో ఒక్క నెలకే ఆగిన పంపిణీ
- కిందటి నెలలో మిగిలినవే ఈ నెల పంపకం
- ఒక్కో షాపునకు 2 క్వింటాళ్లతో సరి
- గత ప్రభుత్వ నిర్వాకంతో నేటికీ తప్పని కష్టాలు



గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నవంబరు నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రతి నెలా నాలుగు రకాల సరుకులు అందజేస్తామని ప్రకటించిన పౌర సరఫరాల శాఖ రెండో నెలలోనే తడబాటుకు గురయింది. బియ్యం, పంచదార, కందిపప్పు మూడింటి తోపాటు నాలుగో సరుకుగా చిరు ధాన్యాలైన రాగులుగానీ, జొన్నలుగానీ, సజ్జలుగానీ ఇస్తామని ప్రకటించింది. రాయలసీమ రైతులు పండించిన చిరుధాన్యాన్ని కొనుగోలు చేసి, ప్రజా పంపిణీ ద్వారా పేదలకు చౌకగా అందిస్తే అటు రైతులకు, ఇటు పేద ప్రజలకు బలవర్ధక ఆహారం దొరుకుతుందని భావించిన ప్రభుత్వం వరుసగా రెండు నెలలు రాగులు, జొన్నలు పంపిణీ చేసింది. చెప్పిన విధంగా కార్డుదారులకు అక్టోబరులో రాగులు, నవంబరు నెలలో జొన్నలు అందజేసిన ఆ శాఖ డిసెంబరు నెల వచ్చేసరికి చేతులెత్తేసింది.

ఆరంభంలోనే అంతరాయం

2014- 19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేదలకు అనేక సరుకులు అందించింది. బియ్యం, పంచదార, కందిపప్పుతోపాటు పామాయిల్, ఉప్పు, చింతపండు వంటి అనేక సరుకులు అందించింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పౌర సరఫరాల శాఖ కోలుకోలేనంతగా దెబ్బతింది. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. పేదలకు దూరమైన రేషన్ సరుకులను ఒక్కొక్కటిగా పేదలకు అందించేలా చర్యలు చేపట్టింది. ఒక్కో నెల ఒక్కో సరుకును పెంచుకుంటూ పేదలకు నిత్యావసర సరుకులు అందిస్తూ వస్తోంది. ఆ క్రమంలోనే ఈ జూలై నుంచి బియ్యం, పంచదారతోపాటు కందిపప్పును అందుబాటులోకి తెచ్చింది. అక్టోబరులో వాటితోపాటు రాగులు అందించింది. తాజాగా నవంబరు నెలలో రాగులకు బదులుగా జొన్నలు అందజేసింది. డిసెంబరు వచ్చే సరికి పరిస్థితి తారుమారయిపోయింది. ఈ నెల అదనంగా ఇస్తానన్న రాగులు, జొన్నలు, సజ్జలు అందుబాటులోకి రాలేదు. గత నెలలో కార్డుదారులు తీసుకోకపోవడంతో మిగిలిన జొన్నలను అధికారులు పంపిణీకి సిద్ధం చేశారు. ఇలా ఒక్కో రేషన్ షాపుకు ఒకటి, రెండు క్వింటాళ్లకు మించి జొన్నలు అందలేదు. దీంతో తొలి రోజు అందుకున్న కార్డుదారులకు మాత్రమే అవి దక్కాయి. ఫలితంగా ప్రజా పంపిణీ వ్యవస్థ విమర్శలకు గురయింది.

నాటి పాపాలే.. నేటి శాపాలు

గత వైసీపీ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పేదలకు చౌక ధరలో సరుకులు అందజేసే రేషన్ షాపులను కేవలం బియ్యం అందజేసే షాపులుగా పరిమితం చేసింది. రేషన్ కార్డులను కూడా బియ్యం కార్డులుగా కుదించి సరుకులు ఆపేసింది. దానికి తోడు పౌర సరఫరాల కార్పొరేషన్‌పై భారీ మొత్తంలో రుణాలు తెచ్చి కార్పొరేషన్‌ను నిండా ముంచేసింది. వీటిని సరిదిద్దుకోవడం, కొత్త సరుకులు కొనుగోలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సవాలుగా మారింది. దీంతో సరుకుల పంపిణీ సమస్యాత్మకంగా మారింది. అనారోగ్య బాధితులకు అత్యవసరంగా మారిన ఈ ధాన్యాలను అందిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బాధితులు కోరుకుంటున్నారు. అయితే తిరిగి జొన్నలు, రాగులు, సజ్జల పంపిణీ ఉంటుందా లేదా అన్నది మాత్రం అధికారులు కచ్చితంగా చెప్పలేకపోతున్నారు.

ఎప్పుడు వస్తాయో చెప్పలేం

జీ లక్ష్మి, డీఎం పౌర సరఫరాల శాఖ

రాయలసీమ రైతులకు ఊతం ఇచ్చేలా వారు పండించే జొన్నలు, రాగులు, సజ్జలను పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు అందించాలని భావించాం. అక్టోబరులో రాగులు, నవంబరులో జొన్నలు అందజేశాం. మళ్లీ అవి అందుబాటులోకి ఎప్పుడు వస్తాయో తెలియదు. అందుబాటులోకి వస్తే తిరిగి వాటిని పంపిణీ చేస్తాం.

ఆ పక్కా ఈ పక్కా నేనే



- అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా..
- వైసీపీ హయాంలో మంత్రికి సన్నిహితుడిగా..
- గోల్డు అప్రైజరుగా ప్రజల బంగారం లూటీ
- బాధితులు రోడెక్కడటంతో కేసులు..
- కూటమి పాలనలో ప్రభుత్వ భూములపై కన్ను
- విస్మయానికి గురవుతున్న కూటమి శ్రేణులు

ఒక సినిమాలో 'ఆ పక్కనుంటావా.. లేక ఈ పక్కనుంటావా..' అంటూ ఓ గీతం ఉంది. కానీ ఆ పాట ఈ యువకుడికి గిట్టుబాటుకానట్టుంది.. అందుకే మరో సినిమాలోని 'ఆ పక్కానేనే.. ఈ పక్కానేనే..' అంటూ అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉంటూ ఇటు ప్రజా ధనాన్ని.. అటు ప్రభుత్వ ఆస్తులను ఎంచక్కా కాజేస్తున్నాడు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో అప్పటి స్థానిక మంత్రి అంబటికి అత్యంత సన్నిహితుడిగా పేరొందిన ఓ యువకుడు ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలోనూ తన మార్కు అక్రమాలను యథేచ్ఛగా సాగిస్తున్నాడు. ముఖ్యంగా పట్టణంలోని ఖాళీ స్థలాలపై కన్నేసి ఎలాగైనా దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు.

సత్తెనపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సత్తెనపల్లి పట్టణానికి చెందిన ఒక యువకుడు గత ప్రభుత్వంలో నేనే..ఈ ప్రభుత్వంలో నేనే.. అంటూ చక్రం తిప్పటంలో చర్చనీయాంశంగా ఉంది. మండలంలోని రెంటపాళ్ళ గ్రామంలో ఒక బ్యాంకులో గోల్డ్ అప్రైజర్‌గా పని చేసిన ఆ యువకుడు సుమారు రూ.4 కోట్ల విలువైన బంగారం దారి మళ్ళించటంలో ప్రముఖ పాత్ర పోషించాడు. ఆ బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టుకున్న పలువురు రైతులు, గ్రామస్థులు ఇతని దెబ్బకు రోడ్డు పైకి ఎక్కి ఆందోళన చేయటంతో పూర్తి విషయం వెలుగులోకి రావటంతో సత్తెనపల్లి రూరల్ పోలీసులు ఇతనిపై, ఇతనికి సహకరించిన బ్యాంక్ ఉద్యోగులపై కేసు నమోదు చేసి అరెస్టులు కూడా చేశారు. ఆ యువకుడిని రక్షించటంలో అప్పటి మంత్రి ప్రముఖ పాత్ర పోషించారు. ఇందుకు కృతజ్ఞతగా ఆ మంత్రి నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో రూ 15 లక్షలు విలువైన బంగారు బహుమతిని ఆ యువ కుడు మంత్రికి ఇవ్వటం, అతను విజేతలకు అందజేయటం, పట్టణంలో ప్రజలందరికీ తెలిసిన విషయమే. వైసీపీ హయాంలో చక్రంతిప్పి అంబటికి సన్నిహితంగా వ్యవహరించిన ఆ యువకుడు నేడు సత్తెనపల్లి పట్టణంలో ఖాళీ స్థలాలు, దాతలు ఇచ్చిన స్థలాలపై దృష్టి సారించి తనదైన మార్గంలో కబ్జా చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన ఈ యువకుడు కూటమి ప్రభుత్వంలోనూ చక్రం తిప్పటం ఏమిటని? పలువురు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో పోలీసు కార్యాలయానికి కేటాయించిన 10 సెంట్ల స్థలాన్ని తనదైన శైలిలో దక్కించుకొనేందుకు ఈ యువకుడు అన్ని ప్రయత్నాలను ప్రారంభించాడు. ఈ 10 సెంట్లే కాక మరికొన్ని స్థలాలను కూడా తన దైన పద్ధతిలో అక్రమ మార్గంలో దక్కించుకొనేందుకు ప్రయత్నించాడు.

మత సంస్థ స్థలం కబ్జాకు యత్నం

ఒక మత సంస్థకు చెందిన స్థలాన్ని కూడా అక్రమ మార్గం లో కాజేసేందుకు ఈ యువకుడు ప్రయత్నాలు ప్రారంభిం చటంతో ఈ అంశం పట్టణంలో చర్చనీ యాంశంగా మారింది. ఇప్పటికే ఆ స్థలానికి సంబం ధించి సర్వే నిర్వహించాలని ఆ యువకుడు మునిసి పల్ సర్వేయర్‌కు దరఖాస్తు చేయించటంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఆ మతానికి చెందిన పెద్దలు దీనిపై తీవ్రస్థాయిలో చర్చిస్తున్నారు.

సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రభుత్వ ఆస్తులను, ప్రభుత్వ ఖాళీ స్థలాలను కాపాడటంపై దృష్టి సారించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మున్సిపాలిటీకి చెందిన ఖాళీ స్థలాల్లో బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ మేరకు కమిషనర్ షమ్మి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే సహిం చేదే లేదని హెచ్చరించారు. అలాంటి వారిపై చట్టప రంగా కేసులు నమోదుచేసి చర్యలు తీసు కుంటామన్నారు.

రీ షెడ్యూల్ విడుదల చేసిన ప్రభుత్వం

ఇప్పటికే రెండు సార్లు వాయిదా

14న నీటి సంఘాలకు.. 17న డీసీలకు ఎన్నికలు

సాగునీటి సంఘాల ఎన్నికలకు... రేపు నోటిఫికేషన్

(నరసరావు పేట, ఆంధ్ర జ్యోతి) సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రీ షెడ్యూల్‌ను విడుదల చేసింది. 11న ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. ఇప్పటికే రెండు సార్లు ఎన్నికలు వాయిదా పడిన విషయం తెలిసిందే. 14న నీటి సంఘాలకు.. 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేస్తారు. ఎన్నికల నిర్వహణకు జలవనరుల, రెవెన్యూ శాఖలు ఏర్పాటు చేస్తున్నాయి. ఎన్నికలను అధికార పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. సేవా భావం కలిగిన వారిని నీటి సంఘాలకు ఎన్నుకోవాలని ఇప్పటికే కూటమి నేతలు రైతులకు పిలుపునిచ్చారు. వైసీపీ అంతగా ఈ ఎన్నికలపై దృష్టి సారించలేదు. పూర్తిగా బలం ఉన్న చోట మాత్రమే ఎన్నికల్లో పోటీ చేయాలని వైసీపీ భావిస్తోంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఒకసారి, వర్షాల కారణంగా మరోసారి నీటి సంఘాల ఎన్నికలను ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. రీషెడ్యూలు ప్రకటించిన నేపథ్యంలో ఈ నెల 14న సాగునీటి సంఘాలకు.. 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పటిష్ఠమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీసీల వారీగా ఓటర్ల జాబితాలను



గుంటూరు బ్రాంచ్ కెనాల్

రెవెన్యూ శాఖ సిద్ధం చేసింది. ఒక్కొక్క టీసీ పరిధిలో 2,500 నుంచి 3,000 మంది రైతులు ఓటర్లుగా నమోదయ్యారు. నీటి సంఘాల టీసీలకు 14న ఎన్నికలు నిర్వహించన్నారు. అదే రోజు సంఘాల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. నీటి సంఘాలకు కాలువ ఎగువ భూముల పరిధిలోని టీసీని అధ్యక్షుడిగా ఎన్నుకుంటే దిగువ భూముల టీసీని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుంటారు. నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు.

కుడి కాలువ పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఇవే..

కుడి కాలువ పరిధిలో 32 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. మాచర్ల, గురజాల, కారంపూడి, కేసానుపల్లి, పిడుగురాళ్ల, తంగెడ, బెల్లంకొండ, క్రోసూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. చామర్రు, నకరికల్లు, ముప్పాళ్ల, సత్తెనపల్లి

(మిగతా 8వ పేజీ)

అది ఆస్పత్రి క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ) కోసం కేటాయించిన స్థలం. దానిని పోలీసు శాఖ పార్కింగ్ కోసం వినియోగిస్తోంది. సీసీయూ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 36.35 కోట్ల నిధులు మంజూరు చేసింది. అయితే ఆస్పత్రి ప్రాంగణంలోని పోలీసు శాఖ వినియోగిస్తున్న స్థలాన్ని స్వాధీనం చేసుకునే సాహసం ఆరోగ్య శాఖ చేయలేకపోతోంది. అంతే కాదు సీసీయూ ఏర్పాటు కోసం ప్రత్యామ్నాయ స్థలాల కోసం వెదుకుతోంది. రోగులకు ఉపయోగపడే స్థలం విషయంలో పోలీసు, ఆరోగ్య శాఖలు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది.

ప్రాణాలకన్నా.. పార్కింగ్ మిన్న

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి) పల్నాడు జిల్లా పేదల ఆరోగ్యానికి భరోసాగా కేంద్ర ప్రభుత్వం క్రిటికల్ కేర్ (సీసీయూ) బ్లాక్‌ను జిల్లాకు మంజూరు చేసింది. నరసరావుపేటలోని ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మించేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రా మిషన్ కింద సీసీబీ నిర్మాణానికి రూ 36.35 కోట్ల నిధులు మంజూరు చేసింది. భవనం నిర్మించేందుకు టెండర్ నిర్వహించాలని ఏపీఎంఎస్ఐడీసీని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతున్నా, సీసీబీ నిర్మాణం సందిగ్ధంలో పడింది. ప్రతిపాదిత స్థలం పోలీసు శాఖ చేతిలో ఉంది. ఆ స్థలాన్ని సీసీబీ నిర్మాణానికి తిరిగి ఇచ్చేందుకు పోలీసు శాఖ ససేమిరా అంటోంది. ఏమీ పాలుపోని ఆరోగ్య శాఖ సీసీబీ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్టు సమాచారం.

ప్రత్యామ్నాయ స్థలం కోసం పరిశీలన..

క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి వేరే ప్రాంతాలలో స్థలాలను కలెక్టరేట్ వర్గాలు పరిశీలిస్తున్నట్టు చెబుతున్నారు. రాజీవ్ గృహకల్ప వద్ద ఉన్న స్థలాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. అలాగే పల్నాడు రోడ్డులోని పాత ఆస్పత్రి భవనాలను కూల్చి వేసి ఇక్కడ సీసీబీ నిర్మించే దిశగా సదరు స్థలాన్ని కూడా పరిశీలించారు. నిబంధనల ప్రకారం సీసీబీని ఏరియా ఆస్పత్రి వద్ద నిర్మించాల్సి ఉంది. వేరొక చోట నిర్మిస్తే అత్యవసర వైద్యం అవసరమైన రోగులను తరలించాలంటే ప్రమాదమే. అదే ఆస్పత్రిలో సీసీబీ నిర్మిస్తే అత్యవసర రోగుల ప్రాణాలను కాపాడే వీలుంటుంది. ఇంతటి ప్రాధాన్యం కలిగిన క్రిటికల్ కేర్ బ్లాక్‌కు స్థలం కేటాయింపు విషయంలో అధికారుల వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారితీస్తోంది. రాజీవ్ స్వగృహ స్థలం పోలీసు శాఖకు కేటాయిచే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలనే డిమాండ్ పేదల నుంచి వస్తోంది. అంతేకాకుండా పోలీస్ కార్యాలయం పార్కింగ్‌కు వినియోగిస్తున్న స్థలంలో సీసీయూ నిర్మించినా కార్యాలయానికి ఎటువంటి అడ్డంకులు ఉండవని స్థానికులు చర్చించు కుంటున్నారు.

- ఇదీ నరసరావుపేట అధికారుల తీరు
- సందిగ్ధంలో క్రిటికల్ కేర్ భవన నిర్మాణం
- ఆస్పత్రికి స్థలం కేటాయింపుపై మల్లగుల్లాలు
- పోలీసు శాఖ వద్ద ప్రతిపాదిత స్థలం
- రూ. 36.35 కోట్లు నిధులు మంజూరు

అది ఆస్పత్రికి కేటాయించిన స్థలమే...

300 పడకల సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి నిర్మాణం కోసం జలవనరుల శాఖకు సంబంధించిన 4.20 ఎకరాల స్థలంను 2016లో ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటి వరకు 200 పడకల ఆస్పత్రి నిర్మించారు. కొత్తగా పల్నాడు జిల్లా ఏర్పాటుతో పోలీసు శాఖ కార్యాలయం కోసం ఖాళీగా ఉన్న ఆస్పత్రి స్థలాన్ని తాత్కాలికంగా తీసుకున్నారు. ప్రస్తుతం 75 పడకల క్రిటికల్ కేర్ భవనం నిర్మించేందుకు ఆరోగ్య శాఖకు స్థలం అవసరం. పోలీసు శాఖ ఆరోగ్య శాఖ స్థలాన్ని తిరిగి ఇచ్చేయాల్సి ఉంది. అయితే స్థలం వెనక్కు ఇచ్చేందుకు పోలీసు శాఖ అంగీకరించడంలేదని సమాచారం. దీంతో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణంకు స్థలం కొరత ఏర్పడింది. భవన నిర్మాణం టెండర్ ప్రక్రియ స్థాయికి వచ్చిన నేపథ్యంలో స్థల కేటాయింపులు జరగకపోవడంతో ప్రతిష్ఠాత్మకమైన సీసీబీని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.



ఖాళీగా ఉన్న సీసీబీ ప్రతిపాదిత స్థలం

పట్టభద్రుల ఓటు కోసం..

కొత్తగా 63,607 దరఖాస్తులు

- రాత్రి 8.15 గంటల వరకు వచ్చిన వివరాల విడుదల
- అర్ధరాత్రి 12 గంటలకు మరికొన్ని పెరిగే అవకాశం

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఓటరు నమోదు ప్రక్రియకి సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం మరో 63,607 దరఖాస్తులు అందాయి. సోమవారం రాత్రి 8.15 గంటల వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎలక్టోరల్ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలి విడుదల చేశారు. కాగా అర్ధరాత్రి 12 గంటల వరకు దరఖాస్తుల దాఖలుకు గడువు ఉన్నందున ఈ సంఖ్య మరికొంత పెరిగే అవకాశం ఉందన్నారు. పూర్తి గణాంకాలను ఎన్నికల సంఘం మంగళవారం సాయంత్రం విడుదల చేస్తుందని చెప్పారు. బాపట్ల జిల్లాలో 4619, ఏలూరులో 1743, గుంటూరులో 23656, కృష్ణాలో 8047, ఎన్‌టీఆర్‌లో 15575, పల్నాడులో 9987 దరఖాస్తులు డ్రాఫ్టు పబ్లికేషన్ అనంతరం వచ్చాయన్నారు. డ్రాఫ్టు పబ్లిష్ చేసే నాటికి 2 లక్షల 90 వేల 978 మందికి ఓటుహక్కు కల్పించారు.

ప్రభావతి ముందస్తు బెయిల్ పిటీషన్ రేపటికి వాయిదా
6
జడ్పీ పదోన్నతుల్లో జంపింగ్!
● ఒకేసారి సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్‌గా ప్రమోషన్
● అర్హతలు.. అభ్యంతరాలను పట్టించుకోకుండానే జాబితాలు
● ఇదీ వైసీపీ హయాంలో అధికారుల అక్రమాలు
సాగర్ ప్రాజెక్ట్‌కు 69 వసంతాలు పూర్తి
8
● డిసెంబరు 10న అప్పటి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన

కుట్లు వేయడంలో శిక్షణ తరగతులు



వాహనం లోపల రమణ యశస్వి, ఎన్‌వీ సుందరాచారి


గుంటూరు మెడికల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): శస్త్రచికిత్సల్లో రోగులకు పలు రకాల కుట్లు వేయడంలో మెలకువలు నేర్పేందుకు నాలుగు రోజులపాటు మొబైల్ వాహనంలో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ సమగ్రాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తెలిపారు. సోమవారం వైద్య కళాశాలలో జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ ఆధ్వర్యంలో సూచరింగ్ టెక్నిక్స్‌పై మెడికల్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఎథికాన్ పేరిట వచ్చిన ప్రత్యేక వాహనాన్ని జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఎయిర్‌కండిషన్డ్ వాహనం లోపల ఏర్పాటు చేసిన పది శిక్షణ టేబుళ్లను, సూచరింగ్ మెటీరియల్స్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ సాధారణ శస్త్రచికిత్సల్లో రోగి శరీరం బయట వేసే కుట్లతోపాటు ల్యాప్రోస్కోపీ సర్జరీల్లో శరీరంలో అంతర్గతంగా వేసే సూచరింగ్‌పై కూడా ఈ వాహనంలో వైద్య విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. నాలుగు రోజులపాటు ఈ మొబైల్ ఆపరేషన్ థియేటర్ (వాహనం) వైద్య కళాశాలలోనే ఉండి గ్రూపుల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తారని వివరించారు.

వర్సిటీలో యోగా కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

పెదకాకాని, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి యోగా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.జాన్సన్ సోమవారం తెలిపారు. ఎంఎస్సీ యోగా రెండో సంవత్సరం లేటరల్ ఎంట్రీ (పీజీ డిప్లొమా ఇన్ యోగా చేసిన వారు) కోర్సుకు, ఎంఎస్సీ యోగా మొదటి సంవత్సరం కోర్సుకు, పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఎంఎస్సీ యోగా రెండో సంవత్సరం లేటరల్ ఎంట్రీ కోర్సుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులో ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులుగా నిర్ణయించామని తెలిపారు. ఎంఎస్సీ యోగా మొదటి సంవత్సరం, పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సుకు ఏదైనా డిగ్రీ కోర్సు ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. ఈనెల 16లోగా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. వివరాలకు 9440315340, 7396458123 సంప్రదించాలని కోరారు.

జడ్పీ పదోన్నతుల్లో జంపింగ్!

- ఒకేసారి సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్‌గా ప్రమోషన్
- అర్హతలు.. అభ్యంతరాలను పట్టించుకోకుండానే జాబితాలు
- ఇదీ వైసీపీ హయాంలో అధికారుల అక్రమాలు



జిల్లా పరిషత్ కార్యాలయం

గుంటూరు సిటీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వడ్డించేవాడు మన వాడైతే బంతిలో ఏమూల కూర్చున్న డోకా ఉండదు అంటారు. గుంటూరు జిల్లా పరిషత్‌లో అదే జరిగింది. పదోన్నతుల ప్రక్రియలో అర్హులను పక్కన పెట్టేసి తర్వాత వారిని అందలం ఎక్కించటం వివాదాస్పదం అయింది. కనీస నిబంధనలు పాటించకుండా జూనియర్ ఉద్యోగులకు ఏకకాలంలో రెండు పదోన్నతులు ఇవ్వటం చర్చనీయాంశంగా మారింది. గత వైసీపీ ప్రభుత్వంలోని నేతలను మచ్చిక చేసుకునేందుకు కొందరు అధికారులు చిన్న ఉద్యోగుల అవకాశాలను పణంగా పెట్టారు. ఇప్పుడు ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రికి ఫిర్యాదులు వెళ్లాయి. తీగ లాగడం మొదలైంది. డొంక కదలటమే మిగిలింది.

ఒకేసారి రెండు పదోన్నతులు

2021లో ఒక ఉద్యోగికి సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్‌గా పదోన్నతి ఇచ్చారు. దానికి కమిషనర్ ఉత్తర్వులు ఉన్నాయని చెబుతున్నారు. వాస్తవానికి ఒకే ఉద్యోగికి ఒకేసారి సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ ప్రమోషన్ ఇవ్వడం నిబంధనలకు విరుద్ధం. సీనియర్ అసిస్టెంట్‌గా కనీసం రెండేళ్ల పాటు పనిచేసిన తర్వాత ప్రొబేషన్ ప్రకటించాలి. ఆ తర్వాత పర్మినెంట్ సీనియార్టీ జాబితా తయారు చేయాలి. ఆ జాబితాలో ప్రొబేషన్ ప్రకటించిన ఉద్యోగి పేరును ముందుకు తీసుకువెళ్లాలంటే అతనికి ముందు ఉన్న వారందరికీ ఆ విషయం తెలియజేసి అభ్యంతరాలు స్వీకరించాలి. అప్పుడు తుది జాబితా విడుదల చేసి పదోన్నతి కల్పించాలి.

ముందు ఉన్నవారిని పక్కన పెట్టేసి..

వివాదాస్పదమైన 2021 పదోన్నతుల వ్యవహారంలో చాలా విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఒకరికి పదోన్నతి ఇవ్వటానికి మరొకరికి అన్యాయం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. జాబితాలో ప్రమోషన్ పొందేందుకు అర్హుడైన ఉద్యోగి ఉండగా, అతన్ని పక్కన పెట్టి అప్పటి ప్రభుత్వంలో పలుకుబడి కలిగిన వారికి అధికారులు మేలు చేశారు. ఫలితంగా 15 ఏళ్లగా సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వారు అదే స్థానంలో ఉండగా, 10 ఏళ్ల క్రితం జాయిన్ అయిన వాళ్లు సూపరింటెండెంట్‌లు, ఏవోలు అయ్యారని పలువురు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు.

సీఎంకు ఫిర్యాదు

జిల్లా పరిషత్‌లో జరిగిన బదిలీల వ్యవహారంలోని అక్రమాలపై గత మూడేళ్లుగా వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయితే మొన్నటి వరకు జడ్పీలో కీలకంగా వ్యవహరించిన అధికారులు, ఉద్యోగులు వక్రమార్గంలో పదోన్నతులు పొందిన వారికి అన్నిరకాలుగా అండదండలు అందించారు. ఈ అక్రమాలపై సీఎం, పంచాయతీ రాజ్ మంత్రి, కమిషనర్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. ప్రమోషన్ పొందే అర్హతలు ఉన్నా దానికి సంబంధించిన పద్ధతి (ప్రొసీజర్) పాటించాలని గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును ఫిర్యాదుకు జత పర్చారు.





ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన మున్సిపాలిటీ ప్రజలకు సమస్యగా మారింది. నరసరావుపేటలోని పల్నాడు రోడ్డు నుంచి సత్తెనపల్లి రహదారికి ఉన్న బైపాస్‌ను కంపోస్టు యార్డుగా మార్చేసింది. పట్టణంలోని వ్యర్థాలను కంపోస్టు యార్డుకు తరలించకుండా బైపాస్ రహదారిలో వేస్తున్నారు. వ్యర్థాలు కుళ్లి దుర్గంధం వస్తుంది. వ్యర్థాలను తగల బెడుతుండటంతో ఈ రహదారిలో ప్రయాణించే వారు ఇబ్బంది పడుతున్నారు. ఎవరైనా సమస్యను సృష్టిస్తే మున్సిపాలిటీకి ఫిర్యాదు చేస్తాం. ఇక్కడ మున్సిపాలిటీయే సమస్యను సృష్టించడమేగాక, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి. ఇకనైనా రహదారిలో వ్యర్థాలను పోయకుండా చర్యలు తీసుకోవాలని ఈప్రాంత వాసులు కోరుతున్నారు.

- నరసరావుపేట, ఆంధ్రజ్యోతి

రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప మాలధారుడు మృతి



శివ రామ కోటిరెడ్డి(ఫైల్)

పెదకూరపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప మాల ధరించిన యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని 75 తాళ్ళూరు - పరస గ్రామాల మధ్య సోమవారం రాత్రి జరిగింది. మండలంలోని 75 తాళ్ళూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచి వజ్రాల పద్మావతి కుమారుడు శివ రామకోటిరెడ్డి(38) అయ్యప్ప స్వామి మాల ధరించి ఉన్నాడు. మండలంలోని కంభంపాడు గ్రామంలో జరిగే అయ్యప్ప పూజకు వెళ్లి తిరిగి గ్రామం వస్తున్న సమయంలో వెనుక నుంచి లారీ అతి వేగంగా వచ్చి ఢీకొనటంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని తండ్రి వెంకటరెడ్డి కూడా ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు.

కమ్యూనిటీ సైన్సు, అగ్రికల్చర్ కోర్సులకు అడ్మిషన్లు

గుంటూరు సిటీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ కమ్యూనిటీ సైన్సు, బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు తెలిపారు. ఎన్ఆర్ఐ కోటా కింద ఈ సీట్లను భర్తీ చేయనున్నామని, అడ్మిషన్ల ప్రక్రియ మంగళవారం నుంచి మొదలై 13వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు లాం ఫామ్‌లోని కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్ ఆఫీస్‌లో హాజరు కావాలని తెలిపారు.

28న చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు

- 18న నామినేషన్‌ల స్వీకరణ

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ ఎన్నికలు ఈ నెల 28న నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18న నామినేషన్‌లు స్వీకరిస్తారు. నామినేషన్‌లు దాఖలు చేసిన వారి జాబితాను 19న ప్రకటించనున్నారు. 21న నామినేషన్‌ల పరిశీలన కాగా 23న సాయంత్రం 5 గంటల లోపు నామినేషన్‌లు ఉపసంహరించుకోవచ్చని తెలిపారు. 26న నామినేషన్‌ల తుది జాబితా నోటీసు బోర్డుపై ప్రకటించనున్నారు. 28న జిన్నాటవర్ సెంటర్‌లోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని ఇప్పటికే సభ్యులకు సందేశాలు పంపించారు. కాగా ప్రతి ఏటా జరిగే చాంబర్ ఎన్నికల్లో ఈ దఫా కూడా ప్రస్తుత అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులుకు పోటీగా గతంలో చాంబర్ కార్యదర్శిగా వ్యవహరించిన రంగా బాలకృష్ణ అధ్యక్ష బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో కూడా ఆంజనేయులుకు పోటీగా బరిలో దిగి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ఈ క్రమంలో 28న జరిగే చాంబర్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి.

ప్రభావతి ముందస్తు బెయిల్ పిటీషన్ రేపటికి వాయిదా

గుంటూరు(లీగల్), డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎంపీ, ప్రస్తుత శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐదో నిందితురాలిగా ఉన్న అప్పటి గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలు చేసుకున్న పిటీషన్ డిసెంబరు 11కు వాయిదా పడింది. ఈ కేసులో తాను నిర్దోషినని పేర్కొంటూ తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ డాక్టర్ ప్రభావతి గుంటూరు జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాది మల్లవరపు శేఖర్ బాబు ద్వారా పిటీషన్ దాఖలు చేసిన విషయం విదితమే. ఈ పిటీషన్‌లో తనను కూడా పార్టీగా చేర్చాలని, తన వాదనలు కూడా వినాలని కోరుతూ రఘురామకృష్ణంరాజు కూడా తన న్యాయవాదులు వీవీ లక్ష్మీనారాయణ, కావూరి గోపీనాథ్‌ల ద్వారా ఇంప్లీడ్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌లు సోమవారం రెండో అదనపు జిల్లా జడ్జి వైనాగరాజా ఎదుట విచారణకు రాగా ప్రభావతి తరపు న్యాయవాది శేఖర్ బాబు వాదనలు వినిపించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. అయితే ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితుడైన రాష్ట్ర పాసిక్యూషన్స్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ పోలీసుల తరఫున వాదనలు వినిపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, అయితే ఈ కేసులో దర్యాప్తు అధికారి సెలవులో ఉండటంతో కేసు డైరీ తనకు అందలేదని కోర్టుకు తెలిపారు. ఇంప్లీడ్ పిటీషన్‌లో రఘురామకృష్ణంరాజు తరఫు న్యాయవాది కావూరు గోపీనాథ్ తన వాదనలు వినిపించారు. కేసు డైరీ అందకపోవడంతో ముందస్తు బెయిల్ పిటీషన్‌పై వాదనలు సాగలేదు. రఘురామకృష్ణంరాజు వేసిన ఇంప్లీడ్ పిటీషన్‌పై ఈనెల 11న ఉత్తర్వులు జారీ చేస్తానని న్యాయమూర్తి పేర్కొన్నారు ముందస్తు బెయిల్ పిటీషన్ కూడా 11వ తేదీకి వాయిదా వేశారు.

యాప్ రుణ వేధింపులు... యువతి ఆత్మహత్యాయత్నం

తెనాలి అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆన్‌లైన్ యాప్ రుణ వేధింపులు.. యువతి ఆత్మహత్యయత్నానికి దారి తీశాయి. గుంటూరు జిల్లా తెనాలి టు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 7న మిస్సింగ్ కేసు నమోదు అయింది. రూరల్ మండలం కొలకలూరుకు చెందిన యువతి వెన్నెల తెనాలిలోని కంప్యూటర్ షాపులో పని చేస్తూ సినిమాకు వెళుతున్నానని చెప్పి ఈ నెల 5న తిరిగి ఇంటికి చేరలేదు. తల్లిదండ్రులు బంధువులను విచారించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ యువతి ఆన్‌లైన్‌లో రుణం రూ.15 వేలు తీసుకుని రూ.50 వేలు వరకు చెల్లించింది. అయినా కూడా ఆన్‌లైన్ యాప్ నిర్వాహకులు ఇంకా చెల్లించాలంటూ వేధింపులకు గురి చేయడం, ఫొటోలు సోషల్ మీడియాలో పెట్టేస్తామని బెదిరించడంతో శ్రీశైలం వెళ్లి ఆదివారం సాయంత్రం శిఖరం ప్రాంతం నుంచి అడవిలోకి దూకేసింది. అక్కడ పని చేసే సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సాయంత్రం వరకు గాలించిన యువతి ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం మళ్లీ గాలింపు చర్యలు చేపట్టి ఓ ప్రాంతంలో పడి ఉన్న యువతిని కనుగొన్నారు. ఆమె వద్ద నుంచి సమాచారం తెలుసుకుని కుటుంబ సభ్యులకు తెలిపారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి పోటీలు

పెదకూరపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జీఆర్‌సీఆర్‌కే శ్రీచైతన్య హైస్కూల్ ప్రాంగణంలో ఈ నెల 10, 11 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, షటిల్, బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయని జీఆర్‌సీఆర్‌కే స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు జి.కవిత సోమవారం తెలిపారు. గుత్తా రత్నచంద్ర రామకోటేశ్వరి మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయని వివరించారు. ఈ పోటీలను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రారంభిస్తారని, విజేతలకు నగదు బహుమతితోపాటు ప్రోత్సాహక బహుమతులు అందిస్తారని వారు వివరించారు.

ఢిల్లీ పోలీసు పేరిట రూ. 9 లక్షలు స్వాహా

- మోసపోయిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు

బాపట్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సైతం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడు. పట్టణ సీఐ ఆర్.అహ్మద్ జాని తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల పట్టణంలోని 1వ వార్డు బేతనీకాలనీకి చెందిన పాశం నాగేంద్ర సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీకు కొరియర్ పార్శిల్ వచ్చిందనీ, అందులో డ్రగ్స్ ఉన్నాయనీ, మేము ఢిల్లీ పోలీసులమంటూ బెదిరించారు. దీంతో ఆ ఉద్యోగి బెదిరిపోయాడు. బ్యాంక్ వివరాలు మొత్తం తెలుసుకొని 9 లక్షల 84 వేల రూపాయలు స్వాహా చేశారు. బాధితుడు చివరకు పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు పట్టణ సీఐ ఆర్.అహ్మద్ జాని సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బుల్లెట్ అదుపు తప్పి యువకుడు మృతి

కర్లపాలెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తనందాయపాలెంకు చెందిన శవనం చందు గోపిరెడ్డి బుల్లెట్ పైనుంచి పడి సోమవారం మృతి చెందాడు. ఎస్సై రంద్ర తెలిపిన వివరాల మేరకు.. శవనం చందు గోపిరెడ్డి బుల్లెట్ వేసుకొని పేరలిలో తన స్నేహితుడిని వదిలి వస్తూ పెదగొల్లపాలెం శివారులో బుల్లెట్ అదుపు తప్పి పక్కన పొలాల్లో పడి మృతి చెందాడు. తండ్రి బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.25
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	98,107,118
చికెన్ విత్ స్కిన్	190.00
చికెన్ స్కిన్ లెస్	200.00

బహిరంగ ప్రకటన

ICICI బ్యాంక్ | నమోదిత కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చాక్లి సర్కిల్ దగ్గర, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390 007. కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో డిసెంబర్ 20, 2024న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://egold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఏదేని రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అద్దంకి	
758405000858	చింతల నెహెమియా
శాఖ పేరు: ఆముదాలవలస	
735905000461	పెంకి సూర్యప్రసాద్
శాఖ పేరు: బాపులపాడు - హనుమాన్ జంక్షన్	
412805003131	తుంగలపల్లి సిరి చైతన్య
శాఖ పేరు: చిలకలూరిపేట	
280505008473	బి రాజేష్
280505006272	పాలపర్తి జాన్ బాబు
280505007928	జంగా ఏడుకొండలు
280505007502	[illegible]
280505005173	[illegible]
280505007929	కంచేటి జస్వంత్ సాయి
280505007911	తెల్ల వాణి ప్రసన్న
280505007927	తెల్ల వాణి ప్రసన్న
280505007960	మిన్నెకంటి లక్ష్మి
280505007986	మిన్నెకంటి లక్ష్మి
280505008556	తుక్కాని పార్వతి
280505008477	తిరుక్కోవలూరి శశాంక్
280505008033	షేక్ రహీముల్
280505008042	కంచేటి యోగేంద్ర బాబు
280505008074	వావిలాలి అఖిల
280505008577	సుంకర సుధీర్
శాఖ పేరు: చింతపల్లిపాడు	
285105000777	లింగయ్య ఉన్నావ
శాఖ పేరు: కడప	
067405012284	ఎరుకల సరస్వతి
067405014002	సింగనమల పల్లవి
067405013794	[illegible]
067405013810	వలుగుత్త నారాయణమ్మ
067405013822	కాశ్ల మణికంఠ
శాఖ పేరు: దాంపూరు- గాజులదిన్నె	
424905001011	ఇందల మీనాక్షి
424905001101	ఇందల మీనాక్షి
శాఖ పేరు: గొల్లపూడి, ఆంధ్రప్రదేశ్	
363005004396	వేటింద్ర చంద్ర
363005004448	బొల్లారు శ్రీలక్ష్మి
శాఖ పేరు: గుడివాడ	
061105007009	దీప్తి సుధ కొమరవల్లి
061105006726	మాలతి నాగులపల్లి
061105006998	మాగంటి హైమావతి
061105007010	గామినేని వాండు రంగారావు
శాఖ పేరు: గుంటూరు-కొత్తపేట	
664905602381	పి రవి
664905602408	ప్రత్తిపాటి సురేంద్ర బాబు
664905602390	గురిందపల్లి ఇంద్ర నీల్
శాఖ పేరు: గుంటూరు- పట్నంబజార్	
058905008415	షేక్ అబ్దుల్ రెహమాన్
058905009569	అడపాల శివ నాగేశ్వరరావు
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179705006292	[illegible]
179705006230	భూక్యా నాగరాజు నాయక్
179705006261	పాము భుజంగరావు
179705006306	ముత్తినేని వీరమ్మ
శాఖ పేరు: కంభంపాడు	
307605000516	[illegible]
307605000518	కొల నరేష్
307605000528	ఆస్పిరెడ్ల స్వరూపరాణి
307605000594	పిలపాల రాధ
శాఖ పేరు: కందుకూరు	
069705020829	మద్దినేని మహేష్ బాబు
069705018644	ముద్ద పద్మజ
069705021254	ముద్ద పద్మజ
069705021420	ముద్ద పద్మజ
069705018790	గుత్తికొండ యోగేశ్వరరావు
069705022471	[illegible] మల్లికార్జున
069705021479	సురేష్ బాబు గొడవేరు
069705022453	సురేష్ బాబు గొడవేరు
069705020999	యనమల స్వప్న
069705021882	అమర వెంకట సుబ్బారావు
069705021991	యనమల స్వప్న
069705022523	పరుచూరి బాలగోపాల్
శాఖ పేరు: కనిగిరి	
069805011112	[illegible]
069805012277	ఈర్ల బాల కోటేశ్వరరావు
069805017488	నంబూరి యేసు
069805015122	[illegible]
069805015768	నాగుర్ వలి షేక్
069805017463	బాతుల వెంకట నరసయ్య
069805017652	సయ్యద్ ఖాదర్ భాష
069805018208	యెండ్లూరి విజయ రాణి
శాఖ పేరు: కావలి	
069305005185	గంగపట్నం రవికుమార్
069305009205	చేతల కోటయ్య
069305013329	తాటిపర్తి దిలీప్ కుమార్
శాఖ పేరు: కోవూరు	
377905002773	పాలకీర్తి కోటేశ్వరరావు
377905002778	గెల్లా ఏడుకొండలు
377905002930	తలారి రాదమ్మ
శాఖ పేరు: లేమల్లెపాడు	
285005000416	పరుచూళ్ల శ్రీనివాసరావు
శాఖ పేరు: మాచర్ల-ఆంధ్రప్రదేశ్	
377005004068	వంగ నాగరాజు
377005004004	ఏడుకొండలు దూదల
శాఖ పేరు: మచిలీపట్నం	
130905001571	సాంబశివరావు తలారి
130905002066	పల్లికొండ చార్లెస్ ప్రసన్న కుమార్
శాఖ పేరు: మదనపల్లె	
067305036048	కిరణ్ కుమార్ మునిరాజు
067305035970	శ్రీ ధన లక్ష్మి
శాఖ పేరు: మార్కాపూర్	
395105002042	షేక్ మస్తాన్ వలి
395105002819	షేక్ మస్తాన్ వలి
395105003133	షేక్ మస్తాన్ వలి
395105003865	బి రఘు నాద రెడ్డి
395105002435	కొండేటి వినోద్ కుమార్
395105003868	పెంచికల దాసయ్య
శాఖ పేరు: నందలూరు	
177505000640	తుమ్మల శ్రీధర్ కుమార్ గౌడ్
177505000541	సయ్యద్ జమీర్
177505000548	పగడ కాలువ శివ రామమోహన్
177505000693	గుండికోట గంగా దేవి
శాఖ పేరు: నరసన్నపేట	
751905000474	ముంజూరి పాండు రంగారావు
751905000840	సమేల సుశీల
751905000873	వరుదు నవీన్ కుమార్
శాఖ పేరు: నరసరావుపేట	
067905019112	దొంతిరెడ్డి అంజిరెడ్డి
067905022562	చనుమోలు సుధారాణి
067905022552	గన్నెపూడి ఆనందరావు
శాఖ పేరు: నెల్లూరు	
631005022122	బి రఘునాద రెడ్డి
631005021583	బి రఘు నాద రెడ్డి
631005022782	బి రఘు నాద రెడ్డి
631005020811	యాటిని సుధీర్
631005022662	నేటి సత్యనారాయణ రెడ్డి
631005022690	చదలవాడ శ్రీహరి
శాఖ పేరు: నూజివీడు	
198205005516	తుల్లిమిల్లి రఘువీర్ ప్రకాష్ శ్రీవాత్సవ
శాఖ పేరు: ఒంగోలు	
131305008931	రఘునాథ్ బాబు బయ్యవరపు
131305009031	రఘునాధ్ బాబు బయ్యవరపు
131305009075	పొనుగోటి హరికృష్ణ
131305009111	ధరణాసి అనంత లక్ష్మి
శాఖ పేరు: పలాస	
069905010928	గొల్లంగి నరసింహులు
069905010927	గొల్లంగి నరసింహులు
069905009720	బైనపల్లి భారతమ్మ
069905011033	సోరా మీనాక్షి
069905010924	మురపాల మురపాల భానుమతి
069905011530	గుంటు చిరంజీవి
069905011534	బైనపల్లి దొరయ్య
శాఖ పేరు: పార్వతీపురం	
070105015908	పైలపల్లి సమ్మోజెస్
070105016008	జగన పవనకుమార్
070105014187	మోదరం పురోహిత్
070105016088	బడే శ్రీనాథ్
070105016135	యలగాడ జయప్రకాష్
070105016686	రాయల చిన్నయ్య
శాఖ పేరు: పెదన పోలూరు	
285805000698	నెల్లూరు వెంకటేశ్వర్లు
285805000845	మొచర్ల శ్రీనివాసులు
285805000847	దాసరి ప్రభాకర్
285805000848	దాసరి ప్రభాకర్
285805000854	[illegible]
శాఖ పేరు: పోరంకి	
236805002028	అరుమల్లి సతీష్ కుమార్
శాఖ పేరు: ప్రొద్దుటూరు	
067505013040	యర్రాబోగుల రాజా
067505012788	సయ్యద్ [illegible]
067505012789	సయ్యద్ [illegible]
శాఖ పేరు: రైల్వే కోడూరు	
430605002744	హేమంత్ కుమార్ రెడ్డి మలిరెడ్డి
శాఖ పేరు: రాజం	
378005003417	అక్కపోలు సుధాకర్
378005003381	ఉలుకూరు గణపతిరావు
378005003640	శాసపు వైకుంఠ రావు
378005003685	యండమూరి సంతోష్
శాఖ పేరు: రాజంపేట	
067605003931	మెన్నూరు శ్రీనివాస బాబు
067605003980	మెన్నూరు శ్రీనివాస బాబు
067605004473	మెన్నూరు శ్రీనివాస బాబు
067605007712	రమేష్ బాబు బుడిగి
067605011155	తోపుగుంట గౌరి
067605010711	సయ్యద్ మహమ్మద్
067605010717	సయ్యద్ మహమ్మద్
067605010746	సయ్యద్ మహమ్మద్
067605011202	చిరుగొట్టు హరి
067605011215	గాలి వెంకటయ్య
శాఖ పేరు: రాయచోటి	
395705004135	వెంపల్లి దీన
395705004140	రేవన రాజేష్
శాఖ పేరు: సత్తెనపల్లి	
285305000582	బోర్లగడ్డ నాగరాజు
285305000642	బోర్లగడ్డ నాగరాజు
285305000605	బోర్లగడ్డ నాగరాజు
శాఖ పేరు: శ్రీకాకుళం	
070005003621	వజ్జ రామదాసు
శాఖ పేరు: తణుకు	
044005009140	భరత్ కుమార్ రామిశెట్టి
శాఖ పేరు: తెనాలి	
253105005860	మల్లికార్జున పెమ్మసాని
253105005776	మల్లికార్జున పెమ్మసాని
253105006630	రావూరి ప్రియాంక
253105006096	తలకల ఆనంద్ బాబు
253105005119	చింతల శ్యామ్ సుందర బాబు
253105006422	ఘట్టమనేని నాగశిరోమణి
253105006423	ఘట్టమనేని నాగశిరోమణి
253105005824	చిన్నా శ్రీ లక్ష్మి
253105006618	మల్లేల మధు బాబు
శాఖ పేరు: తుళ్లూరు, ఆంధ్రప్రదేశ్	
362605000587	అఖిల్ కుమార్ కోనూరు
362605000692	లాలాడి శివపార్వతి
శాఖ పేరు: తిరువూరు	
395905002066	నోముల రఘు
శాఖ పేరు: విజయవాడ భారతీ నగర్	
665205602894	కోటంరాజు శివశంకర్ ప్రసాద్
శాఖ పేరు: విజయవాడ ఏలూరు రోడ్డు	
180305002443	లక్ష్మీ నాథ్ కనమర్లపూడి
శాఖ పేరు: విజయవాడ వన్ టౌన్	
030305006073	షేక్ షఫీన్
శాఖ పేరు: ఆదిలాబాద్	
032705007236	[illegible]
శాఖ పేరు: ఇబ్రహీంపూర్	
186405002717	మోటా శ్రీకాంత్
శాఖ పేరు: చంద్రంపేట	
220105000470	బోన మహేందర్
శాఖ పేరు: చెన్నై కుదంబాక్కం	
057705002683	శ్రీ లక్ష్మీ ప్రసాద్ [illegible]
శాఖ పేరు: గద్వాల్	
092005010640	జంగం వారి గంగయ్య
092005015619	ఎల్ లక్ష్మి
శాఖ పేరు: గోదావరిఖని	
068205008920	దాసరి దీప్తి
శాఖ పేరు: [illegible]	
785505000968	బొర్రెడ్డి తరుణ్ కుమార్ రెడ్డి
785505001039	బొర్రెడ్డి తరుణ్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: హుజూర్‌నగర్	
431405002727	పేరంచు సిద్దయ్య
431405003916	వడ్లమూడి మస్తాన్
431405004391	నల్ల అచ్చమ్మ
శాఖ పేరు: హైదరాబాద్-శివం రోడ్డు	
236205001559	నరేంద్ర పి
శాఖ పేరు: హైదరాబాద్-అమీర్ పేట	
111305004628	పేర్వాల కిషోర్
శాఖ పేరు: జనగాం	
070305013366	బానోత్ ప్రవీణ్‌కుమార్
070305017266	తేజావత్ శ్రీనివాస్
070305017309	సాధు రామారావు
శాఖ పేరు: మహబూబ్ నగర్	
068905020646	మేడిపల్లి రవి కుమార్
శాఖ పేరు: మేడ్చల్	
279805001960	యర్రంరెడ్డి లక్ష్మణ్ కుమార్
శాఖ పేరు: [illegible]	
248405000492	షేక్ [illegible]
శాఖ పేరు: పెద్దపల్లి	
068305021273	తుమ్మా గోపీ కృష్ణ
శాఖ పేరు: రంగియా	
325205000514	అజితాల్ ఇస్లాం
శాఖ పేరు: సంగారెడ్డి	
131205008991	బద్దని శ్రీకాంత్
శాఖ పేరు: షాద్‌నగర్	
379905005054	వడ్డే ఎల్లయ్య
శాఖ పేరు: సిద్దిపేట	
069105022037	సాంబరి శివ ప్రసాద్
069105012640	ల్యాగల యాదేందర్ రెడ్డి
069105019907	గుర్రం రాజి రెడ్డి
069105020506	గుర్రం రాజి రెడ్డి
069105020521	పరిగొల్ల సతీష్
069105021999	పరిగొల్ల సతీష్
069105020731	కంకునాల నర్సింహులు
069105021578	పొన్నాల వేణుగోపాల్ రెడ్డి
069105021615	తుమ్మన్నపల్లి అన్నపూర్ణ
069105021663	గ్యార లక్ష్మి
069105022591	మహ్మద్ షాదుల్లా
శాఖ పేరు: సూర్యాపేట	
280705008894	[illegible]
శాఖ పేరు: తాండూరు	
379805008278	మల్లెల మాధవి
శాఖ పేరు: ఉట్నూరు	
222405000822	జి జ్యోతి
శాఖ పేరు: వికారాబాద్	
395805003231	కొమ్ము ఐశ్వర్య
శాఖ పేరు: వరంగల్-Ku క్రాస్ రోడ్స్	
488805000016	సిదువెల అనిత

తేది : 10.12.2024
ప్రదేశం: బాపట్ల, గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఎన్‌టిఆర్, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, ఏలూరు, పార్వతీపురం మన్యం, అన్నమయ్య, వై.ఎస్.ఆర్., హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాల, గద్వాల్, రామగుండం, హుజూర్‌నగర్, నెల్లూరు, వరంగల్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, మహబూబాబాద్, విజయవాడ, మెదక్, సిద్దిపేట, నల్గొండ, తాండూరు (ఆర్.ఆర్.జిల్లా)

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

నేడు డయల్ యువర్ డీఎం

పిడుగురాళ్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): డయల్ యువర్ డీఎం కార్యక్రమం మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు పిడుగురాళ్ల డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిపో పరిధిలో ప్రయాణికులు వారి సలహాలు, సూచనలు, ఫిర్యాదులను 99592 25430 నెంబరుకు ఫోన్‌చేసి తెలియజేయాలన్నారు.

సాగర్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం సోమవారం నాటికి 584.10 అడుగులు ఉంది. ఇది 294.83 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 8298 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 5510 ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్ 15,008 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో సోమవారం 41.54 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా రెండు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

12 నుంచి శిక్షణా తరగతులు

దుర్గి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానికీకరణ సుస్థిరాభివృద్ధి (ఎల్ఎస్‌డీజీ) సాధించేందుకు సర్పంచ్‌లు, అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఈనెల 12 నుంచి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు బ్యాచులుగా ఈ శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని, 12, 13 తేదీల్లోను, 16, 17 తేదీల్లో నిర్వహిస్తామన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

దాచేపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అరుణోదయ 50 వసంతాల సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం దాచేపల్లి నగర పంచాయతీలోని ఆర్అండ్‌బీ బంగ్లా సెంటర్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 14, 15 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే అరుణోదయ 50 వసంతాల సభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగేంద్రబాబు, జిల్లా అధ్యక్షులు మోమిన్ సైదల్లి, షేక్ మదీనా, జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

సత్తెనపల్లి రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ మాగులూరి భాను ప్రకాష్ ఆర్థిక సహకారంతో మండలంలోని ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే గర్భిణులకు సోమవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు మాగులూరి కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్, కొండవీటి ప్రసాదు, ఆస్పత్రిసిబ్బంది పాల్గొన్నారు.

కన్నా రంగయ్య ట్రస్టు

సేవలు ప్రశంసనీయం

సత్తెనపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నియోజక వర్గంలో అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని టీడీపీ నేతలు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రూ 1.30 కోట్ల వ్యయంతో ఆల్కలిన్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలకు, ఏరియా వైద్యశాలకు ఉచితంగా మంచి నీటి సరఫరాను అందించటం అభినందనీయమన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్‌లు అందిస్తూ వారి విద్యాభివృద్ధికి కన్నా లక్ష్మీనారాయణ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో కన్నా నాయకత్వంలో నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని ఆ పార్టీ నేతలు బత్తుల ఆదినారాయణ, బొక్కా సంగీతరావు, దివ్వెల శ్రీనివాసరావులు వ్యక్తం చేశారు.

పింఛన్‌దారు మరణిస్తే

నామినీకి మంజూరు

నకరికల్లు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పింఛన్ పొందుతున్న లబ్ధిదారు మరణించినట్లయితే వారి నామినీకి వెంటనే పింఛన్ మంజూరు చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని నకరికల్లు ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ కేవీ శివ ప్రసాదు తెలిపారు. పింఛన్ పొందుతూ భర్త లేదా భార్య మరణించిన వారు ఎవరైనా ఉన్నట్లయితే సంబంధిత సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మృతి చెందినవారి మరణ ధ్రువీకరణపత్రాన్ని దరఖాసుతో పాటు జత చేయాలని తెలిపారు.

ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ ఏర్పాటు

● చైర్మన్‌గా ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సత్తెనపల్లి ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ నియామకమైంది. చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, సభ్యులుగా ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు, జవ్వాజీ రామారావు, శ్రీగిరి మణికంఠ, మారెళ్ళ వీరాంజనేయులు, ఆర్డీవో సత్తెనపల్లి, డాక్టర్ లక్ష్మణరావు, ఎలినేడి లక్ష్మీ తులసీ, ఏపీఎంఎస్ఐ డీసీ ఈఈ, మునిసిపల్ కమిషనర్, డాక్టర్ పోట్ల అరుణ కుమారి, పల్నాడు జిల్లా అసిస్టెంట్ డీఎం అండ్ హెచ్‌వోలు ఉన్నారు.

సోనియా గాంధీ

జన్మదిన వేడుకలు

సత్తెనపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేతలు కేక్ కట్‌చేసి కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి చుక్కా చంద్రపాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, నాయకులు మాదంశెట్టి వేద్రాద్రి, చాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ పనులు వేగవంతం



గామాలపాడు గ్రామంలో మంచినీటి పైపులైన్ పనులు చేపడుతున్న సిబ్బంది

● ప్రతి ఇంటికి అందనున్న కృష్ణాజలాలు
● సాకారంకానున్న దాచేపల్లి ప్రజల కల
● ఫిబ్రవరి చివరికి పనులను పూర్తి కావాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

దాచేపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పల్నాడులో 20 ఏళ్లుగా రాజకీయ నాయకుల నోట్లో ఆనవాయితీగా వస్తున్న వాగ్దానాలలో 'ప్రతి ఇంటికి కృష్ణా జలాలు..' ఒకటి. ఈ మాటను దాచేపల్లి వాసులు ఎప్పటి నుంచో వింటూనే ఉన్నారు. అనేక బాలారిష్టాలు, నిధుల కొరత, ప్రభుత్వాలు మారడం, రకరకాల సమస్యలతో కృష్ణా జలాలు నేరుగా ఇంటికి వస్తాయన్న ఆశలు నీరుగారి పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చొరవ తీసుకొని జలజీవన్ మిషన్‌కు నిధులు ఇప్పించడంతో పాటు వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరి నాటికి కృష్ణాజలాలు ప్రతి ఇంటికి చేరాలని ఆయన అధికారులతో చర్చించి పని పూర్తయ్యే విధంగా కృషి చేయటంతో దాచేపల్లి గ్రామస్థుల కల త్వరలోనే నెరవేరనుంది. ఇందులో భాగంగా పొందుగలలో 269 గృహాలు, శ్రీనివాస పురంలో 135 గృహాలకు మొత్తం 27 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. గామాల పాడులో 900 గృహాలు, శంకరాపురంలో 145 గృహాలకు కలిపి రూ. 1కోటి 10 లక్షల నిధులతో పనులు పూర్తి దశకు చేరుకున్నాయి. తక్కెళ్ల పాడుకు రూ.67లక్షలు, పెద గార్లపాడుకు రూ.కోటి 2లక్షలు, ముత్యాలంపాడుకు రూ.60 లక్షలు, తంగెడకు రూ. 1 కోటి 10 లక్షలు, భట్రుపాలెంకు రూ.60లక్షలు, కాట్రపాడుకు రూ.15 లక్షలు, సారంగ పల్లి అగ్రహారంకు రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఆయా గ్రామాల్లో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మాదినపాడుకు కోటి రూ.60 లక్షలు, కొత్తూరుకు రూ.41 లక్షలు, కేశానుపల్లికి రూ. 1కోటి 40 లక్షల నిధులు మంజూరయ్యాయి కానీ, ఇంతవరకు టెండర్లు పిలవలేదు.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జల్‌జీవన్ మిషన్‌పథకం నడుస్తుంది. గత ప్రభుత్వంలో జల్‌జీవన్ మిషన్‌కు నిధుల కొరత ఏర్పడటంతో పనులు పూర్తి స్థాయిలో కాకపోవడంతో జలజీవన్ మిషన్ పథకం లక్ష్యం అసంపూర్తిగా ఆగిపోయాయి. తిరిగి కూటమి ప్రభుత్వం రాకతో నిధులు మంజూరు కావడంతో వేగంగా జరుగుతున్న పనులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఏళ్లతరబడి కృష్ణా జలాల కోసం ఎదురు చూసిన దాచేపల్లి మండల వాసులకు మరో రెండు నెలల్లో కృష్ణాజలాలు నేరుగా ఇంటికే వస్తాయన్న సమాచారంతో మహిళల్లో సంతోషం వ్యక్త మవుతుంది.

ఫిబ్రవరి చివరికల్లా పనులు పూర్తి చేయాలని ఆదేశం..
- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సోమయ్య

2025 ఫిబ్రవరి చివరి నాటికి జల్ జీవన్ మిషన్ పథకం పనులను పూర్తి చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాలు ఇచ్చినట్లు దాచేపల్లి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సోమయ్య తెలిపారు. ఇప్పటి వరకు టెండర్లు పిలవని గ్రామాలలో కూడా టెండర్లు పూర్తిచేసి పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేసి కృష్ణాజలాలను ఇంటింటికీ అందించే విధంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

అందరికీ అండగా ఉంటాం ..

● విద్వేషాలు రెచ్చగొడితే సహించేది లేదు
● గురజాల డీఎస్పీ బీ జగదీష్
● రెంటచింతల పోలీస్ స్టేషన్ సందర్శన



పోలీసు స్టేషన్ ఆవరణను పరిశీలిస్తున్న డీఎస్పీ

రెంటచింతల, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): సమస్య వచ్చినప్పుడు ప్రతి ఒక్కరికి అండగా నిలిచేది పోలీసు లేనని గురజాల డీఎస్పీ బీ జగదీష్ అన్నారు. గురజాల పట్టణ 26వ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జగదీష్ వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం తొలిసారిగా రెంటచింతల పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ గృహ సముదాయం, ఆవరణలోని తుప్పు పట్టిపోయిన వాహనాలు పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పుపట్టి పోయిన వాహనాల్లో ఎక్కువగా మద్యాన్ని అక్రమంగా తరలిస్తూండగా సీజ్ చేసినవి ఉన్నాయని ఎస్ఐ సీహెచ్ నాగార్జున వివరించారు. పెండింగ్ కేసుల వివరాలు గురించి అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషనులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొడితే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు రోడ్డుభద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు ఫోన్‌చేస్తే వ్యక్తిగత, బ్యాంకు ఆర్థిక లావాదేవీల సమాచారం ఏదీ చెప్పొందని ప్రజలకు సూచించారు. సమావేశంలో ఈయన వెంట కారంపూడి సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్ఐ సీహెచ్ నాగార్జున, సీసీ భాషరమణమూర్తి తదితరులున్నారు.

హాస్టళ్ల మరమ్మతులకు

రూ.74.29 లక్షలు విడుదల

రెంటచింతల,డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి):మాచర్ల నియోజకవర్గంలోని రెంటచింతల, మాచర్ల పట్టణంలోని వివిధ సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు రూ.74.29 లక్షలు విడుదలైనట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెంటచింతల ఎస్సీబాలికల హాస్టల్‌కు రూ.14.95 లక్షలు, మాచర్ల పట్టణంలోని బాలికలహాస్టల్‌కు రూ.21 లక్షలు, కళాశాల బాలుర హాస్టల్‌కు రూ.17.14 లక్షలు, కళాశాల బాలికల హాస్టల్‌కు రూ.21.20 లక్షలు విడుదలయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు.

దరఖాస్తులు ఆహ్వానం

పిడుగురాళ్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఐసీడీఎస్ పరిధిలో పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లోని పలు గ్రామాలలో ఖాళీగావున్న అంగన్‌వాడీ ఆయా పోస్టులకు అర్హులైనవారు ఈనెల 19వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయాలని ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో షేక్ రుక్సానా సుల్తానాబేగం తెలిపారు. పిడుగురాళ్లలోని 27వ వార్డు చెరువుకట్ట బజారు, 1వ వార్డు చంద్రపాలెం, 30వ వార్డు సుద్దగుంతల ఏరియా, చెన్నాయపాలెం, పండిటివారిపాలెం, జూలకల్లు, జానపాడు, కామేపల్లి ఆర్ఆర్ సెంటర్, చిన అగ్రహారం, మాచవరం మండలంలోని పిన్నెల్లి, మాచవరంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టులకు అర్హులైనవారు గడువు తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9440814518 నెంబరును సంప్రదించాలని కోరారు.



హుస్సేన్‌బీకి శాలువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కన్నా

టీడీపీలోకి వైసీపీ

ఎంపీటీసీ సభ్యురాలు

సత్తెనపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామానికి చెందిన వైసీపీ ఎంపీటీసీ సభ్యురాలు షేక్ బందెల హుస్సేన్‌బీ సోమవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే కన్నా ఆమెకు శాలువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీపరంగా తగిన గుర్తింపు, గౌరవం ఇస్తామని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు వీరభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పింఛన్‌దారులతో మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ గబ్రూనాయక్

పింఛన్ల తనిఖీ

మాచర్ల రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంభంపాడు - 2 సచివాలయ పరిధిలో సోమవారం స్పెషలాఫీసర్ గబ్రూనాయక్, ఎంపీడీవో ఫణికుమార్‌నాయక్‌లు పింఛన్ల తనిఖీకార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరిగి పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో 505 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా 416 మందిని తనిఖీ చేశారు. మిగతా వారిని కూడా తనిఖీ చేసి పూర్తి వివరాలను వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. నకిలీ పింఛన్ల ఏరివేతలో భాగంగా ఈ తనిఖీ చేపట్టినట్లు స్పెషలాఫీసర్ గబ్రూనాయక్, ఎంపీడీవో ఫణికుమార్‌నాయక్‌లు తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు, రేపు శిక్షణా తరగతులు

నకరికల్లు,డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళ, బుధవారాల్లో సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ ఇస్తున్నట్లు ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ కేవీ శివప్రసాదు తెలిపారు. శిక్షణకు సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు.

బస్సు ఎక్కబోయి జారిపడి..

● గుర్తు తెలియని వ్యక్తికి గాయాలు

మాచర్లటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఎక్కబోయి జారిపడి వ్యక్తికి గాయాలైన సంఘటన మాచర్ల పట్టణంలో జరిగింది. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో మాచర్ల బస్టాండ్‌లో గుర్తుతెలియని వ్యక్తి ఆర్టీసీ బస్సు ఎక్కబోయి జారిపడి గాయాలపాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. విషయం తెలుసుకున్నపోలీసులు ఆవ్యక్తిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా వైద్యులు ప్రాథమిక చికిత్సను అందించి అనంతరం నరసరావుపేటకు తరలించారు. ఆ వ్యక్తి వివరాలు తెలిసిన వారు మాచర్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

లారీ ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు

సత్తెనపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సైకిల్‌పై వెళుతున్న ఓ వ్యక్తిని లారీ ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం పట్టణంలోని ఐదు లాంతర్ల సెంటర్‌లో జరిగింది. పట్టణానికి చెందిన శ్రీనివాస్ సైకిల్‌పై వెళ్తున్న సమయంలో ఇసుక లారీ అతని సైకిల్‌ను వేగంగా ఢీ కొట్టింది. దీంతో శ్రీనివాస్ కిందపడటంతో లారీ టైరు అతని కుడి కాలుపై ఎక్కగా కాలు విరిగి పోయింది. శ్రీనివాస్‌ను చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కన్నా నాగరాజు

టీడీపీ సభ్యత్వ నమోదు

సత్తెనపల్లి, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 12వ వార్డులో సోమవారం టీడీపీ రాష్ట్ర నేత ఎలినేడి రామస్వామి, మన్నెం శివ నాగమల్లేశ్వరరావు, స్థానిక నేతల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించగా, గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు వక్కంటి అజయ్, మార్కెట్ రాజు, పోట్ల ఆంజనేయులు, రాంబాబు, తొండెపి నవీన్, పల్లంరాజు శ్రీనివాసరావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పంట బీమా చేయించండి

● బీమా జిల్లా మేనేజర్ లింగయ్య
● మాచవరంలో వరిలో పంట కోత ప్రయోగం



వరి పంట కోత ప్రయోగం చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

మాచవరం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రానున్న రబీ సీజన్‌లో వరి సాగు చేసే రైతులు పంట బీమాకు దరఖాస్తు చేయించుకోవాలని ఫ్యూచర్ జనరల్లి టోటల్ ఇన్సూరెన్స్ సొల్యూషన్స్ జిల్లా మేనేజర్ లింగయ్య రైతులకు సూచించారు. సోమవారం మండల కేంద్రమైన మాచవరంలో రైతు గుడె రామయ్య వరి పొలంలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పథకంలో భాగంగా వరి పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. దీనిలో 16.500 కిలోగ్రాములు దిగుబడి వచ్చిందని, దీని ఆధారంగా దిగుబడి అంచనా ఎకరానికి 30 నుంచి 32 బస్తాల రావచ్చని అన్నారు. ఈసందర్భంగా లింగయ్య మాట్లాడుతూ డిసెంబరు 31లోపు ఎకరానికి రూ.630 చెల్లించి పంటకు బీమా చేయించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు కరుణకుమారి, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ నరసింహారావు

'పీఎం స్వనిధి' పథకాన్ని

సద్వినియోగం చేసుకోండి

మాచర్లటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం స్వనిధి పథకాన్ని చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. మెప్మా ఆధ్వర్యాన పట్టణంలో సోమవారం నిర్వహించిన స్వనిధి ప్రచార ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. సొంతంగా చిరువ్యాపారాలు చేసుకుంటున్న వారు లోను కోసం మెప్మా కార్యాలయంలో స్వనిధికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకులు రుణాలు అందించి వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, ఇన్‌చార్జి టీఎంసీ రాజశేఖర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వలు వార్డుల్లో పర్యటన..

గుడ్ మార్నింగ్ మాచర్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు పట్టణంలోని 21,22 వార్డులతో పాటు ఆజాద్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. వార్డులోని మౌలిక వసతులను పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

ఆక్రమణదారులపై

చర్యలు తీసుకోవాలి

దుర్గి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముటుకూరు గ్రామంలో గల జడ్పీ హైస్కూల్ ప్రహరీ పక్కన ఉన్న ప్రభుత్వస్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులు ఏర్పాటు చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుక్కమూడి ప్రసాద్ కోరారు. ఈమేరకు సోమవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫణీంద్రకుమార్‌కు వినతిపత్రం అందించారు.

ద్విచక్రవాహనాలు ఢీ

● నలుగురికి గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

నకరికల్లు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎదురెదురుగా వస్తున్న ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో నలుగురికి గాయాలైన ఘటన పిడుగురాళ్ళ ఓడరేవు రహదారిలో దేచవరం మిద్దె సమీపాన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నకరికల్లుకు చెందిన నలవల్లి ఆంజనేయులు, కైలాష్‌లు ద్విచక్ర వాహనంపై నరసరావుపేట నుంచి నకరికల్లు వైపు వస్తున్నారు. ఇదేసమయంలో శ్రీను, ఈర్ల ప్రసాదు అనే ఇద్దరు ద్విచక్రవాహనంపై పిడుగురాళ్ళ నుంచి నరసరావుపేట వైపునకు వెళ్తున్నారు. శ్రీను, ప్రసాద్‌లు బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న ఆంజనేయులు, కైలాష్‌ల ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. ఈప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108వాహన సిబ్బంది క్షతగాత్రులను నరసరావుపేటకు తరలించారు.

మున్సిపాల్టీల అభివృద్ధికి నిధులివ్వండి

● మంత్రి నారాయణను కోరిన ఎమ్మెల్యే యరపతినేని



రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి నారాయణతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గురజాల నియోజకవర్గ పరిధిలోని పిడుగురాళ్ల, గురజాల, దాచేపల్లి పురపాలక సంఘాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరి నారాయణను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కోరారు. సోమవారం ఎమ్మెల్యే యరపతినేని రాష్ట్ర సచివాలయంలో మంత్రి నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. పుర పాలక సంఘాల్లో రహదారులు, డ్రైయిన్లు, సెంట్రల్ లైటింగ్, పార్కులు, తాగునీటి సరఫరా పథకాలకు నిధులు ఇవ్వడంతో పాటు అసంపూర్తి నిర్మాణంలో వున్న పురపాలక సంఘ భవనాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణను కోరగా తగిన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు.



సభలో మాట్లాడుతున్న సీజీజీబీ చైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి

గ్రామీణ ప్రజలకు చేరువగా సీజీజీబీ సేవలు

పెదకూరపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు (సీజీజీబీ) సేవలు అందిస్తుందని సీజీజీబీ చైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని 75 తాళ్ళూరులో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు శాఖను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఖాతా దారులకు వ్యవసాయ ఆధారిత రుణాలు, వ్యాపార, వ్యక్తిగత విశ్వకర్మ భూమి కొనుగోలుకు రుణాలు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఏపూరి అయ్యప్ప, విశ్రాంత ఆర్ఎం శ్రీనివాసరెడ్డి, పలు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

పెదకూరపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తమ్మవరం గ్రామంలో సోమవారం ఓ బాలిక, బాలుడికి వివాహం చేస్తున్నారనే విషయం తెలిసి ఐసీడీఎస్, పోలీసు శాఖ అధికారులు అక్కడకు చేరుకొని ఆ వివాహన్ని అడ్డుకున్నారు. బాలికల, బాలుర తల్లిదండ్రులతో అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాల జరిగే నష్టాల గురించి వివరించారు. అలాగే మైనర్లకు వివాహాలు చేస్తే చట్ట పరమైన చర్యలు ఉంటాయన్న విషయాన్ని తెలియజేసి హెచ్చరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ షేక్ మున్నీ, పోలీసులు పాల్గొన్నారు.



పాటిబండ్లలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న అర్తిమళ్ల రమేష్

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

పెదకూరపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్ల నిర్మాణంలో సదురు కాంట్రాక్టర్లు నాణ్యతను తప్పక పాటించాలని టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్ అన్నారు. మండలంలోని పాటిబండ్ల గ్రామంలో రూ.7 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ల పనులను సోమవారం ఆయన మాజీ ఎంపీపీ గల్లా బాబూరావుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎక్కడా ఏ విధమైన అభివృద్ధి పనులను చేపట్టలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాకే అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఏరువ బాలిరెడ్డి, షేక్ అజ్మల్లా, పాటిబండ్ల రత్తయ్య, శివయ్య, పోపూరి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.



క్రోసూరు హైస్కూల్లో వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

నేడు ఉద్యోగుల చలో విజయవాడ

● పలు పాఠశాలల్లో వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

క్రోసూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సీపీఎస్ ఉద్యోగులు మంగళవారం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు చిలకా సురేష్, పోలూరి పిచ్చయ్య పిలుపు నిచ్చారు. ఈమేరకు సోమవారం క్రోసూరు హైస్కూల్లో సంఘ నేతలు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా తమ సమస్య పరిష్కారానికి నోచుకోవటం లేదన్నారు. మండలంలోని 88 తాళ్ళూరు, ఊటుకూరు, దొడ్లేరు, బయ్యవరం, నాగవరం, హసానాబాద్ హైస్కూళ్ళల్లో కూడా ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు వాల్‌పోస్టర్లను విడుదల చేసి చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు, శ్రీధర్, ఇసాక్, శారద, లక్ష్మి, సామ్రాజ్యం, శ్రీహరి ప్రసాదు, శ్రీనాథ్, చంద్రశేఖరరెడ్డి, లీల కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమస్య ఇది.. స్పందించరూ





మండల కేంద్రం క్రోసూరులోని ఎర్రబాలెం, క్రోసూరు గ్రామాల మధ్య రోడ్డు పక్కనవున్న బీసీ శ్మశాన వాటిక అధ్వాన స్థితిలో ఉంది. శ్మశానం లోపలకు వెళ్ళాలంటే సరైన దారి కూడా లేదు. వర్షం కురిస్తే నడుము లోతు నీటిలో దిగి లోపలకు వెళ్ళాల్సిందే. అంత్యక్రియలకు ఏ మాత్రం అనువుగా లేని శ్మశాన వాటికను చదును చేయటంతో పాటు చుట్టూ ప్రహరీ నిర్మించాలని, ప్రధాన రహదారి నుంచి లోపలకు వెళ్ళటానికి దారి ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. - క్రోసూరు, (ఆంధ్రజ్యోతి)


పెదలంకలో మన కడియం



విత్తనాల ద్వారా మొక్కలు వృద్ధి



మొక్కలకు అంట్లు కడుగుతున్న రైతు



అమ్మకానికి సిద్ధం చేసిన పనసమొక్కలు



తైవాన్ జామ మొక్కలు

గతంలో మొక్కలు కావాలంటే తూర్పుగోదావరి జిల్లా కడియంకు వెళ్లి రైతులు తెచ్చుకునే పరిస్థితి ఉండేది. ఇదంతా రైతులకు దూరా భారం.. ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడం గమనించి.. తొమ్మిదేళ్ల క్రితం బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పెదలంకలో ఓ నర్సరీని వెంకట సురేంద్ర ఏర్పాటు చేశారు. వివిధ రకాల పండ్ల మొక్కలు లభించే ఈ నర్సరీ ద్వారా పలువురికి జీవనోపాధి కూడా లభిస్తోంది. వ్యవసాయంపై మక్కువతో ఈ ఆలోచన చేసిన వెంకటసురేంద్ర, మన ప్రాంతంలోనే నర్సరీ ఏర్పాటు చేశారు.



గంగాబోండాం కొబ్బరిమొక్కలు



భట్టిప్రోలు మండలం పెదలంకలోని నర్సరీలో వివిధ రకాల మొక్కలు

- 30 ఎకరాల విస్తీర్ణంలో.. 500 రకాల మొక్కలు
- రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు తెలంగాణాకూ మొక్కల సరఫరా
- రైతులకు గిట్టుబాటు ధరకే విక్రయం
- నలభై మందికి జీవనోపాధి

రేపల్లె, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా రైతులు పంటలు సాగుచేస్తుంటారు. ఏడు దశాబ్దాల కాలంలో వ్యవసాయరంగంలో ఎన్నోమార్పులు చోటు చేసుకున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందులో భాగంగానే సాంప్రదాయ వ్యవసాయం కంటే ఎక్కువమంది రైతులు ఉద్యాన వ్యవసాయం (హార్టీకల్చర్) వైపు మొగ్గుచూపుతున్నారు. ఈ విధానంలో పంటల సాగు వలన అధిక పోషక విలువలు, ఖనిజాలు లభిస్తాయి. పర్యావరణ పరి రక్షణకు, పచ్చదనం మెరుగుకు తోడ్పడుతుంది. అంతేగాక, నీటివసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో పండ్ల తోటలను సాగుచేయవచ్చు. రాయలసీమతో పాటు కోస్తా జిల్లాల్లో కూడా ఉద్యాన సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పెదలంక గురించి తెలుసుకోవాలి. పెదలంకకు చెందిన వేములపల్లి వెంకటసురేంద్ర 30 ఎకరాల్లో అధునాత నర్సరీని ఏర్పాటుచేశారు. ఐదు వందలకు పైగా వివిధ రకాల మొక్కలు ఇక్కడ ఉన్నాయి. ఉన్నత విద్యావంతుడు అయిన సురేంద్ర, వ్యవసాయంపై మక్కువతో ఉద్యాన వ్యవసాయంపై మక్కువతో ఈ రంగంలోకి దిగారు.

గతంలో మొక్కలు కావాలంటే తూర్పుగోదావరి జిల్లా కడియంకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ఈ నేపథ్యంలో ఆలోచన చేసిన వెంకట సురేంద్ర, మన ప్రాంతంలోనే నర్సరీ ఏర్పాటు చేయాలనుకున్నారు. అన్ని రకాల మొక్కలను అందుబాటులో ఉంచితే, రైతులకు దూరాబారము తగ్గుతుందని, ఇక్కడ నర్సరీ ఏర్పాటు చేస్తే కూలీలకు జీవనోపాధి కల్పించడంతో పాటు ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని భావించారు.

కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లో..

కృష్ణానది పరీవాహక ప్రాంతమైన పెదలంక గ్రామాల్లో రైతులు వాణిజ్య పంటలే కాకుండా లాభదాయకంగా ఉండే పండ్ల తోటలను సాగుచేస్తున్నారు. జామ, మామిడి, గంగిరేవు, బత్తాయి, సపోట, వాటర్‌యాపిల్, పుచ్చకాయ, కొబ్బరి, నిమ్మ తదితర పంటలను సాగుచేస్తున్నారు. రెండేళ్ల కష్టపడితే ముప్పై ఏళ్లపాటు ప్రతి ఏడాది ఆదాయాన్ని పెంపొందించుకునే విధంగా రైతులు ఆలోచన చేస్తున్నారు.

నాణ్యమైన మొక్కలను అందించడమే లక్ష్యం
నర్సరీ యజమాని వెంకటసురేంద్ర



సీడ్‌లెస్ నేరేడు మొక్కలను చూపెడుతున్న రైతు సురేంద్ర

రైతులకు గిట్టుబాటు ధరలో నూటికి నూరు శాతం నాణ్యమైన మొక్కలను అందించటమే నా లక్ష్యం. వాతావరణంలో మార్పులకు అనుగుణంగా మారుతున్న కాలానుగుణంగా నాటుహైబ్రీడ్ కొత్తరకం మొక్కలను అందించేలా ప్రయత్నం చేస్తున్నాం. 30 ఎకరాల విస్తీర్ణంలో 40 మంది కూలీలతో తొమ్మిదేళ్లుగా నర్సరీ నడుపుతున్నాం. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తెలంగాణా రాష్ట్రానికి కూడా మా నర్సరీ నుంచి మొక్కలు సరఫరా చేస్తున్నాం. మా నర్సరీలో రూ.50 నుంచి రూ.1000 వరకు మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు.

నర్సరీలో పలు రకాల మొక్కలు

నర్సరీలో విత్తనాల ద్వారా మొక్కలను తయారు చేయడంతో పాటు మొక్కలను పెంచేందుకు అంట్లు కట్టి మొక్కలను సిద్ధం చేస్తుంటారు. జామలో 20 రకాల మొక్కలు ఉన్నాయి. వాటిల్లో నాటుజామ అలహాబాద్ సఫే, తైవాన్‌జామ, తైవాన్ పింకు జామ, మధురసఫేరా, దావల్‌సఫేరా, ఫిషర్ సఫేదా లాంటి మొక్కలు నర్సరీలో ఉంచారు.

నేరేడులో రకాలు

నేరేడులో ఏడు రకాలు మొక్కలు ఉన్నాయి. వాటిలో నాటు నేరేడు మొక్కలకు గింజ ఎక్కువ ఉండటంతో గుజ్జు తక్కువగా ఉండటం వల్ల పూర్తిస్థాయిలో నేరేడు పండ్లు తినే పరిస్థితి లేదు. సీడ్‌లెస్ నేరేడులో ఐదు రకాల మొక్కలు ఉన్నాయి. వాటిల్లో ధూట్‌దాల్, ఏ85, సీడ్‌లెస్ నేరేడు,సీఏఎస్ఎఫ్42 అనే మొక్కల్లో సీడ్‌లెస్‌వి ఉన్నాయి.

మామిడి మొక్కల్లో 20 రకాలు

మామిడిలో 20 రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో బంగినపండ్లు, చిన్నరసాలు, పెద్దరసాలు, పందూరి, కొబ్బరిమామిడి, కొత్తపల్లి, కొబ్బరిదర్శహరి, హిమ్మైల్, కేసర్, అల్ఫాన్స్, అమరాపాని, మల్లిక, పునాసా, కాటిముని, ఎంగ్రిన్ ఆరెంజ్ వంటి రకాలు అందుబాటులో ఉంచారు.

ఐదడుగుల్లో కొబ్బరిమొక్కలు

గతంలో 30 నుంచి 50 అడుగుల కొబ్బరి చెట్లు ఉండేవి. కొబ్బరికాయలు కోయాలంటే నానా ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అందుకు భిన్నంగా ఐదు నుంచి ఏడు, పది అడుగులు లోపే కొబ్బరిచెట్లు ఎదిగేలా, దిగుబడి అధికంగా ఇచ్చే కొబ్బరి చెట్లు అందుబాటులోకి ఉన్నాయి. నాటుకొబ్బరి, గంగాబోండా, కేరళగ్రీన్, మలేషియన్, గంగాబోండా మొక్కలు ఇక్కడ లభిస్తాయి. ఐదడుగుల గంగాబోండా మొక్క రెండేళ్లలో దిగుబడి ఇస్తుంది. మొదటల్లో దిగుబడి తక్కువగా ఉన్నా ప్రతి ఏటా దాని దిగుబడి క్రమేపి పెరుగుతుంది. ఈ మధ్యకాలంలో ఈ తరహా మొక్కలను రైతులు, గృహయజమానులు పెంచుతున్నారు.

వివిధ రకాల పండ్ల మొక్కలు

నర్సరీలో దానిమ్మలో రెండు రకాల మొక్కలు ఉండగా సుపర్, భగవన్, నాటు దానిమ్మ, హైబ్రీడ్ దానిమ్మ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. సపోట మొక్కల్లో నాటు, పాట సపోట కాలపర్తి, బనానా సపోట, తైలాండ్ సపోటాలతో పాటు వాటర్ యాపిల్‌ల్‌లో సీడ్‌లెస్ మొక్కలు స్టార్ ఫ్రూట్స్ పులుపు,తీపి మొక్కలు పనస మూడు రకాలు తైలాండ్ పిన్,బారయాన్‌జై33 మొక్కలు విక్రయిస్తున్నారు. టేకుచెట్లు, నిమ్మకాయ మొక్కల్లో బాలాజీ, నాటు, తైవాన్, బత్తాయిలో బత్తాయి, సద్గురి, మల్బాజఫా, మల్బాబర్పీ, వీఆర్త్‌నాద్, బ్రెజిల్ బత్తాయి, రేగిపండ్లు, కాశ్మీర్‌యాపిల్, దాల్చినచెక్క, యాలకులు, సీతాఫలం, రామాఫలం, లక్ష్మణఫలం, చింతకాయచెట్లతో పాటు వివిధ రకాల పండ్లమొక్కలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు మారేడు చెట్లు, దాల్చినచెక్క వంటి మొక్కలు కూడా అందుబాటులో ఉన్నాయి.



మలేషియన్‌గ్రీన్ కొబ్బరిమొక్కలు



సంవత్సరంపాటు కాచే ఐదడుగుల పునాసా మామిడిమొక్కలు



నర్సరీలో మొక్కలకు నీరుపెడుతున్న సంరక్షకురాలు

మరో ఎమ్మెల్సీ... వైసీపీకి గుడ్‌బై?

- మండలికి వెళ్లొద్దన్న ఆదేశాలను పాటించని ఏసురత్నం

(5వ పేజీ తరువాయి)

పోలీసు అధికారిగా మహిళలు, ప్రజా జీవితంలో ఉన్నవారి గౌరవాన్ని తగ్గించేలా, హీనంగా అటువంటి పోస్టులు పెట్టే వ్యక్తులు ఏ పార్టీ వారైనా శిక్ష అనుభవించాల్సిందే అని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ మాటలతో వైసీపీ పెద్దలు ఆయనపై మరింత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అంతమాత్రమే కాకుండా వైసీపీ ఎమ్మెల్సీ ఈ మధ్య కాలంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరైన సమావేశాల్లో కూడా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం వంటి వాటిపై వైసీపీ పెద్దలకు నచ్చనట్లు తెలుస్తోంది.

టీడీపీ నేపథ్యమే...

పల్నాడు జిల్లా గురజాలలో పుట్టిన ఏసురత్నంది మొదట నుంచి టీడీపీ నేపథ్యమే. ఆయన చాలా కాలం పాటు స్వర్గీయ నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయుడు వద్ద సెక్యూరిటీ అధికారిగా పనిచేశారు. వైసీపీ 2019లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సీటు కేటాయించటంతో ఆ పార్టీలో చేరారు. మూడు సార్లు దేశంలోనే అతి పెద్దదైన గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ గా పనిచేశారు.ఇప్పుడు వైసీపీ పెద్దల వైఖరిని ఆయన బహిరంగంగానే వ్యతిరేకి స్తున్నట్లు సమాచారం.

అటువైపే చూపు...

జనసేన నేతలు ఇప్పటికే పలుమార్లు ఆయన ఇంటికి వెళ్లి పార్టీలోకి రావాలని కోరినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ కూడా ఆయన గురించి ఇప్పటికే ఆరా తీసినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తం మీద వైసీపీ ఎమ్మెల్సీ ఏసురత్నం రేపో మాపో జనసేనలో చేరే అవకాశం మెండుగా కనిపిస్తున్నది.

సాగర్ ప్రాజెక్టుకు 69 వసంతాలు పూర్తి



నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ (ఫైల్)

- డిసెంబరు 10న అప్పటి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన
- కుడి, ఎడమల కాలువలతో తెలుగు రాష్ట్రాలకు నీరు
- విద్యుత్ ఉత్పత్తిలోనూ కీలక భూమిక
- మానవ శ్రమ నిర్మిత కట్టడంగా ఖ్యాతి

తెలుగు రాష్ట్రాల ప్రజల జీవనధారగా ఖ్యాతి గడించి.. వేలాది మంది ప్రజలు, రైతుల శ్రమశక్తితో నిర్మితమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన జరిగి ఈ ఏడాది డిసెంబరు 10వ తేదీ నాటికి 69 వసంతాలు పూర్తయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా.. రైతుల పాలిట కల్పతరువుగా విరాజిల్లుతున్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి 10-12-1955న అప్పటి మన తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు. సాగు, తాగునీటి అవసరాలను తీర్చడమే కాకుండా విద్యుత్ ఉత్పత్తిలోనూ కీలక భూమిక పోషిస్తూ బహుళార్థ సాధక ప్రాజెక్టుగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు పేరు గడించింది.

డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రూపకల్పనకు ఆనాటి ప్రముఖ ఇంజనీర్ కేఎల్ రావు, ముత్యాల జమీందార్ మహేశ్వరప్రసాద్‌ల ఆలోచనలే మూలమని చెప్పవచ్చు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి వేలాది మంది శ్రమజీవుల శ్రమశక్తి, వందలాది మంది ప్రాణార్పణలు నేటికీ మరువలేనివి. ఈ ప్రాజెక్ట్ 1970లో నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. డ్యాం నిర్మాణ దశలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ మొట్టమొదటి చీఫ్ ఇంజనీరుగా పనిచేసిన మీర్ జాఫర్ అలి నిబద్ధత కొనియాడదగింది. ప్రపంచ రాతి నిర్మాణాల ప్రాజెక్టుల్లో కెల్లా నాగార్జున సాగర్ డ్యాం పొడవు, ఎత్తుల్లో ప్రథమస్థానంలో ఉండడం గమనార్హం. నాగార్జున సాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, ఇది 285 చ.కి.మీ. విస్తీర్ణం కలిగి 408 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని కలిగి ఉంది. గత ఐదు దశాబ్దాలుగా వచ్చిన వరదలకు రిజర్వాయర్‌లో పూడిక చేరడంతో సాగర్ ప్రాజెక్ట్‌లో నీటి నిల్వ సామర్థ్యాన్ని 312 టీఎంసీలుగా ప్రభుత్వం నిర్ధారించింది. అంటే సుమారు 96 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని రిజర్వాయర్ కోల్పోయింది.

● జవహర్ కెనాల్ ..

కుడి కాలువకు ఆనాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 1956 అక్టోబరు 10న శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ కాలువకు ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 1967 ఆగస్టు 4న నీటిని విడుదల చేసి జాతికి అంకితమిచ్చారు. దీనిని జవహర్ కెనాల్ అని పిలుస్తారు. ఈ కాలువ గుంటూరు, ప్రకాశం జిల్లాలో సుమారు 203 కి.మీ. ప్రవహిస్తూ రైతన్నల ఆశాజ్యోతిగా వెలుగొందుతోంది. ఈ కాలువ కింద 11.74 లక్షల ఎకరాలుకు నీరందుతోంది. ఈ కాలువ కింద ఆయకట్టును 22 బ్లాకులుగా విభజించారు. వీటికి 9 బ్రాంచ్ కెనాల్స్ కలిగి 5342 కి.మీ. పంటలకు నీటిని అందిస్తోంది. దీనికితోడు ఫీల్డ్ ఛానల్స్ ద్వారా 14400 కి.మీ. పంటలకు నీరు అందుతోంది.

● లాల్‌బహుదూర్ కెనాల్ ..

జై జవాన్.. జై కిసాన్ అని నినదించిన మాజీ ప్రధాని జ్ఞాపకార్థం సాగర్ ఎడమ కాలువకు లాల్ బహదూర్ కెనాల్ అని నామకరణం చేశారు. ఈకాలువకు 1959లో అప్పటి రాష్ట్ర గవర్నర్ బీమ్‌సేన్ సచార్ శంకుస్థాపన జరుపగా, కుడి కాలువతోపాటే ఇందిరాగాంధీ 1967 ఆగస్టు 4న ప్రారంభోత్సవం చేశారు. ఈ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీటిని అందిస్తోంది. మొత్తం 297 కి.మీ. పరిధిలోని పొలాలకు సాగు నీరు అందుతోంది. దీనికున్న 7 బ్రాంచ్ కాలువల ద్వారా 7722 కి.మీ., ఫీల్డ్ ఛానల్స్ ద్వారా 9654 కి.మీ. పంట పొలాలను సస్యశ్యామలం చేస్తుంది. వీటికి తోడు 26 క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలయ్యే నీటితో కృష్ణా డెల్టా ప్రాంత రైతులకు పంటలు పండించేందుకు ఉపయోగకరంగా ఉంది.

● జలవిద్యుత్ కేంద్రాలు

నాగార్జున సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్‌గా సేద్యపు నీటినే కాకుండా జలవిద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రంగా కూడా ప్రాముఖ్యతను పొందింది. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌పై నిర్మించిన 410 మెగావాట్ల ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, కుడి కాలువపై 90 మెగా వాట్ల జలవిద్యుత్ కేంద్రం, ఎడమ కాలువపై 60 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రాలను నిర్మించారు. వీటికితోడు కుడి కాలువపై హైడల్ పవర్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ రాష్ట్రంలో సాగు, తాగునీటితోపాటు విద్యుత్ కొరతను కూడా తీరుస్తోంది.



నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ శంకుస్థాపన నాటి దృశ్యం

సామాన్యులకు అందుబాటులో ఇసుక



- కేవలం లోడింగ్, రవాణ ఛార్జీలు మాత్రమే వసూలు
- దూరాన్ని బట్టి టన్ను రూ.550 నుంచి రూ.575
- ట్రాక్టర్ రూ.4,500, చిన్న లారీ రూ.7500, 10 టైర్ల లారీ రూ.17 వేలు

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నెల క్రితం కొండెక్కి కూర్చున్న ఇసుక ధర దిగొచ్చింది. వైసీపీ ప్రభుత్వంలో వలే సీనరేజ్ ఛార్జీలు వసూలు చేయకపోతుండడం, స్టాక్‌యార్డులు, రీచ్‌ల వద్ద టీడీపీ కూటమి ప్రభుత్వం పుష్కలంగా ఇసుక అందుబాటులో ఉంచుతుండడంతో ధర నేల చూపులు చూస్తున్నది. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా టన్ను రూ. 550కి వచ్చేసింది. బల్క్ ఆర్డర్స్‌కి అయితే టన్ను రూ. 500కే సరఫరా చేయడానికి ఇసుక సప్లయర్లు పోటీ పడుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో ట్రాక్టర్లు, లారీలు, 10 టైర్ టిప్పర్లు గుంటూరు నగరంలో ఏ మారుమూల ప్రాంతానికి అయినా వస్తుండడంతో డిమాండ్ అనేది ఇప్పుడు లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వ హయాంతో పోల్చుకొంటే దాదాపుగా 50 శాతం వరకు ఇసుక ధర తగ్గినట్లు బిల్డర్లు చెబుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుకపై సీనరేజ్ వసూలు చేయడంతో సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. ఒక దశలో పెద్ద లారీ ఇసుక రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు కూడా వసూలు చేశారు. దాంతో భవన నిర్మాణ రంగం కుదేలైపోయింది. వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడి ఆందోళనలు నిర్వహించారు. అయినప్పటికీ ఇసుకని సామాన్యులకు అందుబాటులోకి తీసుకురాకుండా బడా సంస్థలకు కాంట్రాక్టులు ఇచ్చింది. మరోవైపు ఎన్నికలకు ఏడాది ముందు నుంచే జిల్లా వ్యాప్తంగా ఇసుక రీచ్‌లను అప్పటి వైసీపీ ఎమ్మెల్యేలు చెరబట్టి రూ. కోట్లు పోగేసి తాడేపల్లి క్యాంపు ఆఫీసుకు చేరవేశారు. ఎన్నికల్లో ఓటర్లకు ఆ నగదుని పంచి గెలుపొందాలని చూశారు. అయితే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుకపై ఎలాంటి సీనరేజ్ లేకుండా చేసింది. అయితే స్టాక్‌యార్డుల్లో ఉన్న నిల్వలు అయిపోవడం, ఆ వెంటనే కృష్ణానదికి నెలల తరబడి వరద ప్రవాహం కొనసాగినందున నెల క్రితం వరకు కూడా ధర అందుబాటులో లేకుండా పోయింది. అయితే ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టి ట్రాక్టర్లు, యడ్లబండ్లు వాగులు, వంకల వద్దకు వెళ్లి ఇసుక సొంతంగా తెచ్చుకొనేలా అనుమతులు మంజూరు చేసింది. మరోవైపు రీచ్‌ల వద్ద కూడా పుష్కలంగా ఇసుకని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో దాదాపుగా టన్ను రూ. వెయ్యికి పైగానే ధర ఉండగా నేడు సగానికి సగం దిగి వచ్చింది. ట్రాక్టర్‌లో దాదాపుగా 6 టన్నుల వరకు ఇసుకని పోసుకొచ్చి రూ. 4,500లకే గుంటూరు నగరంలో అన్‌లోడింగ్ చేస్తున్నారు. లారీలలో 11 నుంచి 12 టన్నుల ఇసుకని లోడింగ్ చేసి రూ. 7500లకు డోర్ డెలివరీ చేస్తున్నారు. 10 టైర్ల టిప్పర్‌లలో ఏకంగా 30 టన్నుల ఇసుకని నింపి తీసుకొస్తున్నారు. ఇవి ఎక్కువగా బిల్డర్లు బుకింగ్ చేసుకొంటున్నారు. రూ. 17 వేలకే టిప్పర్లు సరఫరా చేస్తున్నారని బిల్డర్లు తెలిపారు. దీంతో నిర్మాణ రంగం మళ్లీ ఊపందుకొన్నది. ఇటీవలే శంకుస్థాపనలు పెద్ద సంఖ్యలో గుంటూరు నగరంలో జరిగాయి. వాటన్నింటిలో ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. దీనంతటికి కారణం ఇసుక ధర అందుబాటులోకి రావడమే.

15న జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా విజయవాడ రాక

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా ఈ నెల 15వ తేదీన విజయవాడ రానున్నట్లు ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర కార్యదర్శి దర్శనపు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన గుంటూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14,15 తేదీల్లో విజయవాడలో ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు విజయవాడలోని సిద్దార్థ అకాడమీ, రెండో రోజు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4.30 నిమిషాల వరకు ఈ సమావేశాలు జరుగుతాయన్నా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీ య ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా, అతిధులుగా సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ కే శ్యామ్‌ప్రసాద్, సమరసత సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు తాళ్లూరి విష్ణువు, ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్. పరశురాం, రాష్ట్ర అధ్యక్షుడు గరికిముక్కు సుబ్బయ్య హాజరవుతారని వెల్లడించారు.

10 శాతం గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పూర్తి

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 10 శాతం గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పూర్తి అయింది. గత శుక్రవారం ప్రారంభమైన ఈ సదస్సులు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కలిపి సోమవారం సాయంత్రానికి 84 గ్రామాల్లో పూర్తి అయ్యాయి. బాపట్ల జిల్లాలో 277 గ్రామాలకు 35, గుంటూరులో 198 గ్రామాలకు 16, పల్నాడు జిల్లాలో 366 గ్రామాలకు 33 చోట్ల సదస్సుల నిర్వహణ పూర్తి అయినట్లు ప్రభుత్వం గణాంకాలను విడుదల చేసింది. వీటికి స్పందన బాగా ఉన్నట్లు ప్రకటించింది. బాపట్ల జిల్లాలో 4360, గుంటూరులో 1850, పల్నాడు జిల్లాలో 7260 మంది ప్రజలు ఈ సదస్సులకు హాజరై భూములకు సంబంధించిన పత్రాలు, మ్యాపులు పరిశీలించారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు...రేపు నోటిఫికేషన్

(5వ పేజీ తరువాయి)

మేడికొండూరు, పెదకూరపాడు, అమరావతి, ఫిరంగిపురం, గుంటూరు, పొన్నెకల్లు, లింగంగుంట్ల, చిలకలూరిపేట-1,2, పెదనందిపాడు, సంతగుడిపాడు, రొంపిచర్ల, గంటావారిపాలెం, వినుకొండ, చీకతీగలపాలెం, ఐనవోలు, త్రిపురాపురం, ములకలూరు, సంతమాగులూరు, కొమ్మాలపాడు డీసీలు ఉన్నాయి.

కృష్ణా పశ్చిమ డెల్టాలో డీసీల వివరాలు

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కృష్ణా పశ్చిమ డెల్టాలో మొత్తం 21 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. వాటిల్లో వేమూరు, కొల్లూరు, వెల్లటూరు, రేపల్లె, మోర్తోట, దుగ్గిరాల, తెనాలి, గోవాడ, కూచిపూడి, పీవీ పాలెం, జాగర్లమూడి, పొన్నూరు-1, పొన్నూరు-2, పొన్నూరు-3, బాపట్ల-1, చేబ్రోలు, బాపట్ల-2, చీరాల, చినగంజాం, తక్కెళ్లపాడు, పల్లపాడులకు ఎన్నికలు జరగబోతున్నాయి.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు, సిబ్బందికి శిక్షణను పూర్తి చేశారు. ఎన్నికల సామగ్రిని కూడా సిద్ధం చేశారు. గ్రామల్లో ఒక వైపు రైతులు వరి కోతల బీజీలో ఉండగా మరోవైపు ఎన్నికలు జరుగుతున్నాయి. పల్లెల్లో నీటి సంఘాల ఎన్నికల సందడి నెలకొంది. రానున్న వారం రోజుల్లో ఎన్నికల ప్రక్రియ ముగియనున్నది.

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీలు

రాజకీయ పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా స్వీకరిస్తుండటంతో ఏకగ్రీవ ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జనవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎం చంద్రబాబు ఎన్నికలపై చేసిన కామెంట్స్ నేపథ్యంలో ఎమ్మెల్యేలు ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏకగ్రీవ ఎన్నికలు జరిగేలా కూటమి కసరత్తు చేస్తోంది. గతంలో ఎక్కువ నీటి సంఘాలకు ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. ఈ సారి కూడా అదే స్థాయిలో ఏకగ్రీవాలు జరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

పాఠశాలలో పండ్ల మొక్కలు పంపిణీ

నూజెండ్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ పాఠశాలలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గంగినేని రాఘవ పండ్లు, పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడం జయ రామిరెడ్డి, జడ్పీటీసీ జెడ్డా సుబ్బులు రామయ్య, డీఎల్‌డీఏ మాజీ చైర్మన్ లగడపాటి వెంకటరావు, సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ ముప్పాళ్ళ శ్రీను, పాఠశాలల హెచ్ఎం బీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.



ఆక్రమణలు తొలగిస్తున్న పొక్లెయిన్

రైల్వేస్టేషన్ రోడ్డులో ఆక్రమణల తొలగింపు

నరసరావుపేట రూరల్, డిసెంబరు 9: (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఇరువైపులా సైడు కాల్వలపై దుకాణాలు నిర్వహిస్తున్న వారు స్వచ్ఛందంగా వాటిని తొలగించి మునిసిపల్ సిబ్బందికి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఆక్రమణలను సోమవారం పొక్లెయిన్‌ల ద్వారా తొలగించారు. దుకాణాల యజమానులందరూ స్వచ్ఛందంగా కాల్వపై ఆక్రమణలను తొలగించాలని లేకుంటే పొక్లెయిన్‌ల ద్వారా తొలగించడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ తెలిపారు.

12న చిన్నకంచెర్ల చేపలచెరువు వేలం

చిన్నకంచెర్ల (శావల్యాపురం) డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నకంచెర్ల పంచాయతీ పరిధిలోని మేడిచెరువులో చేపల పెంపకానికి బహిరంగ వేలం ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి చక్రవరం లలిత శ్రీవల్లి సోమవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ వేలంలో పాల్గొనదలచినవారు రూ.20వేలు ధరావతును చెల్లించి పాల్గొనాలన్నారు. వేలం దక్కించుకొన్నవారు పాడిన మొత్తంలో 75 శాతం నగదును వేలం రోజునే చెల్లించాలని, మిగిలిన మొత్తాన్ని రెండు నెలల వ్యవధిలో చెల్లించాలన్నారు. ఆసక్తి కలిగిన వారంతా బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై శిక్షణ తరగతులు

శావల్యాపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులు, అభివృద్ధి పథకాలు, ప్రజారోగ్యం, విద్య తదితర అంశాలపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతులకు మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులంతా తప్పకుండా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

వినుకొండ టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలను ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటుచేసిన వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తహసీల్దార్ మురళిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లు ఏర్పాటుచేయక పోవడంతో దళారుల బారినపడి రైతులు నష్టపోవాల్సి వస్తోందన్నారు. కార్యక్రమంలో పగడాల సుధాకరరెడ్డి, బ్రహ్మం, బాలస్వామి, వెంకయ్య తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



టంగుటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా టంగుటూరులోని ఉత్తర బైపాస్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని సోమవారం పోలీసులు గుర్తించారు. అతని వయసు 40ఏళ్ల లోపు ఉంటుందని, నీలిరంగు జీన్ ప్యాంటు, కృష్ణ బులుగురంగు చొక్కా ధరించి ఉన్నాడు. కాలర్‌పైన టాన్ ట్యాక్స్ టైలర్స్, చిలకలూరిపేట అని రాసి ఉందని ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు తనకు కానీ, సింగరాయకొండ సీఐ, ఒంగోలు డీఎస్పీలలో ఎవరికైనా సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

చిలకలూరిపేట బైపాస్‌పై ఒకరు మృతి

చిలకలూరిపేట, డిసెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): కొత్తగా ప్రారంభమైన చిలకలూరిపేట బైపాస్ రోడ్డుపై సోమవారం ప్రమాదం జరిగింది. బైక్‌పై వెళుతున్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని బాపట్ల జిల్లా బల్లికురవ మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన పునుకూరి హరిబాబు (39)గా గుర్తించారు. అర్బన్ ఎస్ఐ చెన్నకేశవులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంఏఎంలో డేటా మేనేజ్‌మెంట్‌పై వర్క్ షాప్

నరసరావుపేట టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కేసానుపల్లిలోని మేదరమెట్ల అంజమ్మ మస్తానమ్మ ఫార్మసీ కళాశాలలో క్లినాక్సీ ఆధ్వర్యంలో సోమవారం క్లినికల్ రీసెర్చ్ అండ్ క్లినికల్ డేటా మేనేజ్‌మెంట్‌పై నేషనల్ వర్క్ షాప్ నిర్వహించారని చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు తెలిపారు. క్లినాక్సీ వ్యవస్థాపకుడు వేమవరపు సతీష్‌కుమార్ క్లినికల్ రీసెర్చ్ అండ్ డేటా మేనేజ్‌మెంట్ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు, కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ బండ్ల రవితేజ, కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రజల సంపదను దోచుకున్న వైసీపీ నాయకులు

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

నూజెండ్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు రాష్ట్రంలో అక్రమాలు, అన్యాయాలతో ప్రజల సంపదను దోచుకున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. నూజెండ్ల మండల కేంద్రంలో సోమవారం ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయ నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరుతూ జీ రమేష్ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పుడు విధానాల వలనే రెవెన్యూ కార్యాలయం పూర్తి కాలేదన్నారు. రివర్స్ టెండరింగ్ అంటూ కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించక పోవటం, చేపట్టిన పనులను రద్దు చేయటంతో ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తన పాలనలో ఏడు ఎనిమిది సార్లు కరెంటు చార్జీలు పెంచటం, రోడ్లు బాగు చేయకుండా గుంతలమయంగా తయారవ్వటానికి కారణమయ్యాడన్నారు. రెవెన్యూ సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. జల జీవన్ మిషన్, అర్బన్ హౌసింగ్ ఇళ్లను రద్దుచేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు.

ప్రజా దర్బార్‌లో వినతుల వెల్లువ

అధికారులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం లంచాలు డిమాండ్ చేసినా, సక్రమంగా పనులు చేయక పోయినా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేకంగా ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గత వైసీపీ పాలన అస్తవ్యస్తంగా మారటంతో ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. కమ్మవారిపాలెం ఎస్సీ, ఎస్టీ కాలనీ వాసులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ప్రత్యేకంగా ఆధార్ క్యాంపును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్టీ కాలనీ వాసులకు అవసరమైన బర్త్ సర్టిఫికెట్లను సభలో అందజేశారు. నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన చల్లా పిచ్చమ్మ అనే వృద్ధురాలికి మూడు సంవత్సరాల నుంచి పింఛన్ రాలేదని, పమిడిపాడు గ్రామానికి చెందిన నాలి కోటిరత్నం వద్ద విద్యుత్ సిబ్బంది రూ.73వేలు నగదు తీసుకొని రసీదు ఇవ్వక పోవటంపై విచారణ చేపట్టాలని ఎస్ఐ టీవీ కృష్ణారావును ఆదేశించారు. ప్రజా దర్బార్‌లో 139 దరఖాస్తులు రాగా శాఖల వారీగా అధికారులతో వెంటనే పరిష్కారమయ్యేలా చర్చించి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, లగడపాటి వెంకటరావు, టీడీపీ నాయకులు గంగినేని ఆంజనేయులు, వంకాయలపాటి పేరయ్య, కాకాణి వీరాంజనేయులు, ముండ్రు సుబ్బారావు, సోమేపల్లి బ్రహ్మయ్య, గంగినేని రాధాకృష్ణమూర్తి, చంద్రశేఖర్, కుంటా కోటిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు సమస్యలపై వివరిస్తున్న బీసీ హాస్టల్ విద్యార్థులు

సమస్యలపై బీసీ హాస్టల్ విద్యార్థుల ఏకరువు

నూజెండ్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నూజెండ్ల బీసీ బాలుర హాస్టల్‌ను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సోమవారం సాయంత్రం సందర్శించారు. హాస్టల్ పరిసరాలు అధ్వానంగా ఉండటం, దోమల బెడద, పారిశుధ్య లోపం, టాయిలెట్లు పిల్లల చేతనే కడిగిస్తున్నారని, కరెంటు కొరత, వసతి గృహాల్లో ఫ్యాన్‌లు లేకపోవటం, తాగునీరు, భోజనం మెనూ ప్రకారం పెట్టకపోవటం తదితర సమస్యలన్నీ తాము ఎదుర్కొంటున్నట్లు చీఫ్‌విప్ ఆంజనేయులుకు విద్యార్థులు ఏకరువుపెట్టారు. దీనిపై స్పందించిన జీవీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలి

● కలెక్టర్ అరుణ్‌బాబు



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఇతర అధికారులు

నరసరావుపేట టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పీ అరుణ్‌బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా వ్యాప్తంగా 51 మంది అర్జీదారులు తమ వినతులను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర పీ అరుణబాబు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో నలుమూల నుంచి అర్జీదారులు ఇక్కడకి వస్తుంటారని అన్నారు. అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తన భర్త తిరుమలశెట్టి గోపినాథ్ తనను హింసించాడని టీ అంజలీదేవి కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. మండలంలోని ములకలూరులో ఉన్న వక్ఫ్‌బోర్డు భూములు వేలంలో అధికారపార్టీ వారికి కట్టబెట్టాలని చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఎంఐఎం నాయకులతో కలిసి పల్నాడు కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

ప్రజా దర్బార్‌తో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజాదర్బారు ఏర్పాటు చేయడం వలన రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలు సైతం సమస్యలను నేరుగా నాయకుల దృష్టికి తీసుకువచ్చి సాధ్యమైన మేరకు తక్షణ పరిష్కారం పొందుతున్నారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో వివరించారు. ఐదేళ్ళపాలనలో ప్రజలు వారి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువెళ్తే పరిష్కారం లభించకపోగా, కొత్త సమస్యలు ఎక్కడ వస్తాయోనని భయంతో ఉండేవారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ ఏర్పాటుచేసిన ప్రజా దర్బారులో సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకంతో రాష్ట్ర కార్యాలయంకు వచ్చి వారివారి సమస్యలను వినవించుకుంటున్నారని అన్నారు. ప్రజా దర్బార్‌లో పరిష్కారం పొందినవారు చంద్రబాబు నాయుడు, లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు. ప్రజా దర్బార్ సమస్యల పరిష్కార వేదికగా మారిందన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ధర్నా

రొంపిచర్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన రొంపిచర్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కరెంటు చార్జీలను పెంచమని చెప్పి ఇప్పుడు వాటిని పెంచారని తెలిపారు. అదేవిధంగా నిత్యావసర ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పేర్కొన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ బండి నిర్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



శావల్యాపురంలో స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న ప్రతినిధులు

ఉల్లాస్ ట్రస్ట్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ

శావల్యాపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాలను అందజేయడం అభినందనీయమని నోబుల్ టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అదనపు కార్యదర్శి బీవీ నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉద్యోగులు స్థాపించిన ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గతేడాది 8, 9 తరగతుల్లో ప్రతిభ చూపి మంచి మార్కులు సాధించిన శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు జ్యోతిర్మయి, కాత్యాయని, చందన, స్వాతి, సత్యలకు, 9వ తరగతి విద్యార్థులు లక్ష్మీప్రసన్న, హర్షిత, లక్ష్మీగాయత్రి, నాగలక్ష్మి, నాగశివ అంకమ్మలకు, వేల్పూరు జడ్పీ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు శివపార్వతి, హేమలత, తులసి, సాయికృష్ణ, షణ్ముఖనందలకు ఒకొక్కరికి రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతుల చెక్కులను సోమవారం అందజేశారు. అనంతరం ఉల్లాస్ ట్రస్ట్ ప్రతినిధులు వెంకట్, రవిశంకర్, శంతన్‌లను హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వేల్పూరు హెచ్ఎం మహబూబ్ సుభానీ, శావల్యాపురం ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు సుభాష్‌చంద్రారెడ్డి, శ్రీనివాసరావు, భువనేశ్వరి, పీడీ రాజేష్, రికార్డు అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వంద శాతం చెత్త విభజన జరగాలి: కలెక్టర్

నరసరావుపేట కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో, గ్రామ పంచాయతీల్లో వందశాతం చెత్త విభజన జరగాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లా పర్యావరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో గుంటూరు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాంతీయ శాఖ ఈ.ఈ.నజీనా బేగం, జిల్లా పరిశ్రమల అధికారి సుధాకర్, డీఎంహెచ్‌వో రవి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన స్కిల్ హబ్‌లో కోర్సుల గురించిన వివరాలు తెలిపే గోడపత్రికను సోమవారం కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీ సూరజ్ గనోరే, నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ.తమ్మాజీరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 78 ఫిర్యాదులు

నరసరావుపేట లీగల్, డిసెంబరు 9: ప్రతి సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సోమవారం కూడా నిర్వహించారు కార్యక్రమంలో వివిధ అంశాలకు సంబంధించి ఎస్పీకి 78 ఫిర్యాదులు అందాయి. పట్టణంలోని బరంపేటకు చెందిన దేవరపల్లి వెంకట శివారెడ్డి హోటల్ కోసం అద్దెకు తీసుకొని 60 వేల రూపాయలు అడ్వాన్స్ ప్రమీలకు ఇచ్చానని అనంతరం పొయ్యి పెట్టకూడదనటంతో, షాప్ ఖాళీ చేస్తామని చెప్పగా అడ్వాన్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నదని ఫిర్యాదు చేశారు. నరసరావుపేట మండలంలోని ఉప్పలపాడుకు చెందిన మొగిలి కోటేశ్వరావు మధ్యవర్తిగా కుంభ కోటయ్యకు రూ.4.50లక్షలు ఇప్పించి ఉద్యోగం, నగదు ఇప్పించకుండా ఇబ్బంది పెడుతున్నట్లు ఫిర్యాదు చేశారు.

పీపీపీ విధానంలో ప్రతివార్డులో సులభ్ కాంప్లెక్స్

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతి వార్డులో సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్‌తో ముందువస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం నరసరావుపేటలోని పల్నాడు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పీ అరుణ్‌బాబు, జాయింట్ కలెక్టర్ సురజ్‌ను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలో బయో టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామని, దానికి రూ.3 లక్షలు ఖర్చు అవుతుందని అన్నారు. బయో టాయిలెట్స్ నరసరావుపేట పట్టణంలో 50 ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో పాండు, బీజేపీ రంగిశెట్టి రామకృష్ణ, మాతంగి బంగారం, వాసిరెడ్డి రవీంద్ర, మడకా శివప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక సేవా సంస్థ ఒయాసిస్ సేవా కార్యక్రమాలను శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం ప్రశంసించారు. మండలంలోని మురికిపూడిలో ఒయాసిస్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ళ జయమ్మ ఆధ్వర్యంలో వందమంది పేద మహిళలకు దుప్పట్లను పంపిణీ చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్థిక స్తోమత కలిగిన వారి నుంచి విరాళాలు సేకరించి పేదలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలను సంస్థ చేస్తున్నందుకు ఆయన అభినందించారు. ఇటువంటి సేవా సంస్థకు గతంలో ఉన్న అవినీతి మంత్రి సహకరించకపోగా ఆ సంస్థ భూమిని కూడా కాజేయాలని చూశారని విమర్శించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట రాజారమేష్, మండల టీడీపీ అధ్యక్షుడు జె మదనమోహన్, ఒయాసిస్ సభ్యులు కరణం విజయలక్ష్మి, కోలా విజయలక్ష్మి, గట్టు సరోజిని పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నాదెండ్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపురం-బొప్పూడి నూతన బైపాస్‌పై నాదెండ్ల బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సుమారు 55 సంవత్సరాల వయస్సు కలిగిన ఆ వ్యక్తి నాదెండ్ల పై ఓవర్ బ్రిడ్జికి వంద మీటర్ల దూరంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ వ్యక్తి పైనుంచి వాహనాలు వెళ్లటంతో మృతదేహం గుర్తు పట్టలేని విధంగా ఛిద్రమైంది. ప్రమాదం ఆదివారం రాత్రి జరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు. నాదెండ్ల వీఆర్‌వో ఫిర్యాదు మేరకు ఎస్ఐ పుల్లారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ క్యారమ్స్ జట్ల ఎంపిక

నాదెండ్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ క్యారమ్స్ జట్టు ఎంపికకు సోమవారం పోటీలు నిర్వహించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో బాల బాలికలకు నిర్వహించిన పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు తరలి వచ్చారు. అండర్-14 బాలుర విభాగంలో జిల్లా క్యారమ్స్ జట్టుకు ఎంపికైన భాస్కర్ నాయక్, ప్రశాంత కుమార్, శశిధర్ రాణా, జయపాల్, హనుమాన్ నాయక్, స్మిత్‌లు ఉన్నారు. అండర్-17 బాలుర విభాగంలో దుర్గా వెంకటసాయి, స్టీఫెన్ పాల్, బీ లోకేశ్, షేక్ రెహాన్, బీ యోనూష్‌లు ఉన్నారు. అండర్-14 బాలికల జట్టులో వైష్ణవి, హేమశ్రీ, పావని, ఐశ్వర్య, బ్లెస్సీ, అమూల్య, అండర్ - 17 బాలికల జట్టులో సరళాబాయి, శరణ్య, నీలిమ, మౌనిక, రస్మిత, వెంకట పావనిలు ఉన్నారు.

క్లుప్తంగా...

● చిలకలూరిపేట: పట్టణంలోని పురుషోత్తమపట్నం బైపాస్ మార్గంలోని ఏసుక్రీస్తు దివ్య శాంతి నిలయంలో సోమవారం గాస్పెల్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ జరిగింది.

● యడ్లపాడు: కార్డ్స్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో యడ్లపాడు సుగాలి కాలనీలో బాలబాట కార్యకర్తలకు దుస్తులు, నిత్యావసర సరుకులను సోమవారం పంపిణీ చేశారు.

● యడ్లపాడు: మండలంలోని స్పైసెస్‌పార్కు సబ్‌స్టేషన్ పరిధిలోని వంకాయలపాడు ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా కొండవీడు, సొలస, లింగారావుపాలెం, చెంఘీజ్‌ఖాన్‌పేటలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

● నరసరావుపేట లీగల్: వేర్వేరు కేసుల్లో చోరీ సొత్తు కలిగి ఉన్నట్లు నేరం రుజువు అవ్వడంతో పట్టణంలోని బ్యాంక్ కాలనీకి చెందిన షేక్ నాగుల్ మీరా అలియాస్ బిల్లాకు ఒక్కొక్క కేసులో మూడు నెలలు జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్చార్జి న్యాయాధికారి ప్రవళిక సోమవారం తీర్పు వెలువరించారు.

చెట్లు నరికి.. అమ్ముకున్నారు



ఆంధ్రజ్యోతి పరిశీలన

పచ్చదనం కోసం ఏటా రూ.లక్షలు ఖర్చు చేస్తున్న మునిసిపాల్టీ చెట్లను నరికివేసింది. కంచె చేను మేసిన చందాన మునిసిపాల్టీ వ్యవహరిస్తోంది. మునిసిపల్ బంగాళాలోని రెండు భారీ చెట్లను నరికివేశారు. ఈ చెట్లను కార్యాలయ సిబ్బంది విక్రయించి సొమ్ము చేసుకున్నారు. నరికిన చెట్ల మొద్దులను ఆటోలో తరలించేశారు. చెట్లు విక్రయించిన సొమ్ము మునిసిపాల్టీలో జమకాలేదని తెలిసింది. పట్టణంలో ఎక్కడైనా రోడ్ల వెంట చెట్లు నరికితే చర్యలు తీసుకునే పురపాలక సంఘం.. మునిసిపల్ బంగళాలో చెట్ల నరికివేతపై ఎవరిపై చర్యలు తీసుకోవాలి, చెట్లు అమ్మగా వచ్చిన సొమ్మును మునిసిపాల్టీకి జమ చేసేలా చర్యలు ఉంటాయో లేదో చూడాలి. - నరసరావుపేట, ఆంధ్రజ్యోతి



సచివాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

తాగునీరు సరఫరా చేయాలని ధర్నా

వినుకొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పరపాలెం గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సమీపంలో చెరువు ఉన్నప్పటికీ, గడిచిన ఐదు సంవత్సరాలుగా పేద ప్రజలకు తాగునీరు అందించడంలో ఆనాటి పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. నిరుపేదలు నివాసం ఉండే ఉప్పరపాలెం గ్రామస్థులకు తాగునీరు సౌకర్యం లేకపోవడంతో క్యాన్ ఒకటికి రూ.15 చెల్లించి తాగునీరు కొనుక్కోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు నిండా నీరు ఉన్నపటికీ నీటిని సఫరా చేసేవారు లేకపోవడంతో, గ్రామంలోని తాగునీటి కుళాయిలు నిరుపయోగంగా మారాయన్నారు. వైసీపీ పాలనలో గ్రామ సేవకులకు కనీసం జీతాలు చెల్లించిన దాఖలాలు లేవని, దీంతో గ్రామంలో నీటి సరఫరా చేసే నాథుడులేక తాగునీటికి పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాలకులు, జిల్లా అధికారులు స్పందించి నిరుపేదలు నివాసం ఉండే ఉప్పరపాలెం గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సచివాలయం అధికారులకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, పి.వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, దుర్గమ్మ, అరుణ, కాశమ్మ, పద్మ, సుజాత, రమణమ్మతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు, ఖరీదైన వైద్య సేవలకు ఖర్చు పెట్టుకునే స్తోమత లేని వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న 19మంది లబ్ధిదారులకు 14.20 లక్షలు విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జువ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు కప్ అందజేస్తున్న ఎన్ఈసీ కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌బాబు, పక్కన ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు.

ఎన్ఈసీలో ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

నరసరావుపేట కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి). మండలంలోని స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న జేఎన్‌టీయూ కాకినాడ సెంట్రల్ జోన్ అంతర కళాశాలల వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ పోటీలలో సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ బహుమతిని, ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ బహుమతిని, పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల తృతీయ బహుమతిని, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నాలుగో బహుమతిని పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన ముగింపు సభలో విజేతలకు బహుమతులను అందజేశారు. ముగింపు వేడుకలలో ముఖ్యఅతిథిలుగా కాకినాడ జేఎన్‌టీయూ స్పోర్ట్స్ బోర్డ్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ జి.శ్యామ్‌కుమార్, ఎన్ఈసీ కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌బాబు, డాక్టర్ జి.పి.రాజు, ఎన్ఈసీ కళాశాల పీడీ ఎల్.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.